Published from Kadapa RNI NO: APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




ఒంటిమిట్టలో పూర్తి స్థాయిలో అన్నప్రసాద వితరణకు చర్యలు

కడప KADAPA | సంపుటి:01 | సంచిక:219 | మంగళవారం | జులై 15, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.01 | Issue No.219 | Tuesday | 15 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# రామచంద్ర మహాప్రభో! ఏమిటయ్యా నీ లీలలు...

నీ సిండికేట్ రేషన్ రైస్ వ్యాపారంలో వ్యక్తులను ఎందుకు బెదిరించావు?
నీతో అక్రమ బియ్యం వ్యాపారం చేయకపోతే ముప్పు తప్పదా?
చేస్తే డబ్బు ఎగవేతేనా?
సంబరాలు రాంబాబు మానసికంగా క్రుంగిపోయి పరామవదించింది నీవల్ల కదా?
చాట్రాయి గోడ మీద పిల్లి(గోపి)కి ఎంత బాకీ?
మంకొల్లు మధనమధు కి ఎంత బాకీ?
విస్సన్నపేట పోలీసు అధికారికి అతనికి ఏంటి సంబంధం?
ఆయన బెదిరింపులు ఎందుకు?
అడ్డుకున్న వెహికల్ అందిందా?
3 1/2 టన్నులు రైస్ అందిందా? లేదా?
అతనిక్ ఎదురొస్తే అంతేనా?
ఆ పోలీసు అధికారి అండదండలు ఉన్నంత వరకు నీకు ఎదురు లేదా??
ఇంకెంత కాలం ఈ అక్రమ రేషన్ రైస్ వ్యాపారం కొనసాగుతుందో...
ఎంత మంది అధికారులు సహకరిస్తారో...

మరిన్ని వివరాలు తరువాయి సంచికలో

మత్తే బాబి
ప్రజాభూమి స్పెషల్
కరస్పాండెంట్ ఏలూరు



కార్పొరేటర్ ఉన్నా కామ్ గా ఉంటారు...
బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ఉంటే బాగానే చూసు కొంటున్నారు...
ప్లానింగ్ సెక్రటరీ మంచిగా ప్లాన్ లిస్తారు ..
అది అక్రమ బిల్డింగ్ ఆయునా ఆ వైపు చూసే వారుండరు...
పత్రికలలో కథనాలు వస్తే ఫోన్ పే నెంబర్ ఇదేనా అంటూ...
లేదంటే మాట్లాడాలని మాటలు రికార్డు చేయడం..
ఫోన్ లోనే సెటిల్మెంట్ కూడా అంజి ఆరాటం...
మురళి బాబు మాయలు ఇలానే

# అంజిబాబు అనుకుంటే అక్రమ కట్టడాలకు అడ్డే లేదు...

పూర్తి వివరాలు రేపటి సంచికలో

ఉంటాయమో..
చీఫ్ సిటీ ప్లానర్ కు సంచి నిండితే చాలనుకుంటా..
కమిషనర్ కు ఇవన్నీ తెలిసి కూడా...
భవానిపురం ఆర్టీసీ రోడ్ బిల్డింగ్ చిత్రాలే వేరుగా...

ఇది కార్పొరేషన్ అధికారుల మాయాజాలం...
ఈ అక్రమ కట్టడాలను అడ్డుకునే వారే లేరు..?
ఎవరీ అంజిబాబు...ఏమిటా కట్టడం...ఏమిటా కథ

# పాలసీలో పాదర్శకత... మద్యంలో నాణ్యత ఇదే ప్రభుత్వ విధానం




**పేదల జేబులు గుల్ల కాకూడదు...ఆరోగ్యం దెబ్బతినకూడదు**
**అందుకోసమే దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యం ధరల తగ్గింపు**
**కొత్త విధానంతో అక్రమ మద్యానికి చెక్....పెరిగిన ప్రభుత్వం ఆదాయం**
**ఎక్సైజ్ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
**ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన దగ్గరే బ్రాండెడ్ మద్యం ధరలు తక్కువన్న అధికారులు**

**నాణ్యత లేని మద్యం పోవడంతో...ప్రజారోగ్యంలో వచ్చిన మార్పును లెక్కించమన్న సిఎం**


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మద్యం విధానంలో పారదర్శకతే ప్రధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ఈ అంశంపై ఎలాంటి రాజీ లేదని ఆయన తేల్చి చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో అబ్కారీ శాఖపై ముఖ్య మంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అనుమానాస్ప దంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలన్నీ నిలిపివేయాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం విక్రయాలు మాత్రమే జరగాలని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు. ప్రజల ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదని అన్నారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, నాటు సారా విక్రయాలు జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రజారోగ్యంపై ప్రభావం పడకుండా నాణ్యమైన మద్యాన్ని మాత్రమే విక్రయించేలా చూడాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున నకిలీ బ్రాండ్లు విక్రయాలు ఆంధ్రప్రదేశ్ లో జరిగాయని తద్వారా ప్రజల ఆరోగ్య పాడైందని అన్నారు. నకిలీ బ్రాండ్లతో ప్రజారోగ్యంపై ప్రభావం నకిలీ మద్యం బ్రాండ్ల కారణంగా ట్రేడ్ డైవర్ట్ అయ్యిందని తద్వారా రాష్ట్రం ఆదాయం కోల్పోయిందని అన్నారు. అదే సమయంలో ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతిందని సీఎం అన్నారు.

మిగతా 2లో

# విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ రెండో విడత రూ.600 కోట్లు విడుదల

- విద్యార్థులను ఇబ్బంది పెడితే ఆయా కళాశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలతో పాటు క్రిమినల్ చర్యలు తప్పవు
- ఉన్నత విద్యాశాఖ




కార్యదర్శి కోన శశిధర్ ప్రకటన

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి,కర్నూలు

విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ కోసం రెండో విడతగా రూ.600 కోట్లను విడుదల చేస్తూ శనివారం ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. గత ఏడాది 2024 - 25 సంవత్సరానికి సంబంధించి అదనపు మొత్తాన్ని ఉన్నత విద్యాశాఖ విడుదల చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచిపోయింది. పాఠశాలల అభివృద్ధికి అనేక సంస్కరణలు చేపట్టింది. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులను ఉన్నత పాఠశాలలకు పంపి విద్యా వ్యవస్థను గత ప్రభుత్వం అస్తవ్యస్థం చేసిందని విమర్శలు న్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.13 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేశారు. మిగిలిన విద్యార్థులు ఎవరైనా ఉంటే వారికి కూడా రెండో విడత పంపిణీకి శ్రీకారం చుట్టారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విద్యాశాఖ ప్రక్షాళనకు నడుం బిగించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో చదివే కళాశాలల విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ కోసం రెండో విడతగా రూ.600 కోట్లను విడుదల చేస్తూ శనివారం ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.

మిగతా 2లో

# మినీ అంగన్వాడీ కేంద్రాలకు మహర్దశ

- గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 13 మినీ కేంద్రాలు అప్ గ్రేడ్
- కేంద్రాలకు ఆయాల నియామకం
- త్వరలో విడుదల కానున్న నోటిఫికేషన్
- ప్రకటించిన మంత్రి సంధ్యారాణి




ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

మినీ అంగన్వాడీ కేంద్రాలకు ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా హోదా కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నాయి. మెయిన్ అంగన్వాడీ కార్యకర్తగా పదోన్నతి కల్పించడంతో పాటు ఆయా కేంద్రాలకు ఆయాల నియామకం కూడా చేపడతామని, త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఇటీవల ప్రకటించారు.

మిగతా 2లో

# గోవా గవర్నర్గా అశోక్ గజపతిరాజు

- మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు
-హరియాణా గవర్నర్గా ఆషిం కుమార్ ఘోష్
- లద్ధాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్గా కవీందర్ గుప్తా



న్యూఢిల్లీ: మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఉత్తర్వులు జారీ చేశారు. గోవా గవర్నర్గా టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజును నియమించారు. హరియాణా గవర్నర్గా ఆషిమ్ కుమార్ ఘోష్ నియమితలయ్యారు. లద్ధాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్గా BD మిశ్రా రాజీ నామాను ఆమోదించిన రాష్ట్రపతి ఆయన స్థానంలో కవీందర్ గుప్తాను నియమించారు.

మిగతా 2లో

# ఇది దగాకోరు, దివాళా ప్రభుత్వం

కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆగ్రహం

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:



రాష్ట్ర చరిత్రలో ఇంత దగాకోరు, దివాళ ప్రభుత్వం లేదని అధికార కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన నాని... గుడివాడలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమావేశం సందర్బంగా టీడీపీ కార్యకర్తలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, ఉప్పాల రాము దంపతులుపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. టీడీపీ కార్యకర్తలు దాడి చేస్తున్నా... పోలీసులు ప్రేక్షత పాత్ర వహించడంపైనా ఆయన మండిపడ్డారు.

మిగతా 2లో

## రామోజీ ఫిల్మ్ సిటీలో 'శ్రీమద్భాగవతం' ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

రామోజీ ఫిల్మ్ సిటీలో 'శ్రీమద్భాగవతం-పార్ట్ 1' చిత్రీకరణ ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సాగర్ పిక్చర్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని వ్యాఖ్యానించారు.ఫిల్మ్ సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ తెలంగాణకు గర్వకారణమని ఆయన అన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీని ఎంతో అద్భుతంగా నిర్మించారని ప్రశంసించారు. తాను యూనివర్సల్ స్టూడియోను చూడలేదని, కానీ రామోజీ ఫిల్మ్ సిటీ మాత్రం దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో అని కొనియాడారు. రామోజీ ఫిల్మ్ సిటీ తెలంగాణలో ఉందని చెప్పడానికి గర్విస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నలభై ఏళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైందని, కరోనా సమయంలో మళ్లీ ఆ సీరియల్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించిందని గుర్తు చేశారు.
2035 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని ముఖ్యమంత్రి అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందుకోసం విజన్ 2047 డాక్యుమెంట్ సిద్ధం చేసుకున్నామని, అందులో సినిమా రంగానికి ప్రత్యేక అధ్యాయం ఉందని వెల్లడించారు. రామానంద్ సాగర్ నాడు తీసిన 'రామాయణం' సీరియల్ ఎంతటి విజయం సాధించిందో, ఇప్పుడు శ్రీమద్భాగవతం కూడా అంతే విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# సంపాదకీయం

## జనాభా పెంపు.. మంచా-చెడా.. బాబు వ్యూహమేంటి ..!?



రాష్ట్రంలో జనాభాను పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే చెబుతున్నారు. జనాభాను పెంచేందుకు సంబంధించి ప్రత్యేక విధానాన్ని కూడా తీసుకొస్తానని తాజాగా ఆయన ప్రకటించారు. విజయ వాడలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు జనాభా పెంపుదలకు సంబంధించి ప్రకటన చేశారు. జనాభా విధానానికి సంబంధించి ఒక ప్రత్యేక పాలసీని కూడా తీసుకొస్తానని చెప్పుకొ చ్చారు.

గతంలో తానే ఒక్కరు చాలు అని ప్రకటించానని, కానీ ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో జనాభా మరింత పెరగాల్సిన అవసరం ఉందని, అందుకే ఇప్పుడు ఇద్దరి నుంచి నలుగురు పిల్లల వరకు కనాలని ప్రతి కుటుంబానికి సూచిస్తున్నానని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రాయితీలు, ఉద్యోగాలు సహా ఇతర ఉపాధులు, ఆర్థిక అంశాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని ఆయా కుటుంబాలకు మేలు చేస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. అయితే, దేశంలో ఇప్పటికే 140 కోట్ల మందికి పైగా ప్రజల ఉన్న నేపథ్యంలో ఇలా జనాభాను పెంచుకోవడం వల్ల రాష్ట్రానికి జరిగే మేలు ఏమిటి? అనేది ప్రధాన ప్రశ్న. నిజంగానే జనాభా పెరిగితే రాష్ట్రానికి మేలు జరుగుతుందా? అలాంటప్పుడు గతంలో జనాభాను ఎందుకు తగ్గించాలని పిలిపించారు? అనే అంశంపై విస్తృతమైన చర్చ రాజకీయ వర్గాల్లోనే కాదు మేధావి వర్గాల్లో కూడా సాగుతోంది. ప్రస్తుతం చంద్రబాబు చెబుతున్నట్టుగా జనాభా పెరిగితే వారికి ఆహార ధాన్యాలు, ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు కల్పనా వంటివి భవిష్యత్తురాలకు ఇబ్బందికరంగా మారతాయి. కేంద్రం నుంచి వస్తున్న పన్నుల వాటాలను పెంచుకునేందుకు, జనాభా పెంచేందుకు దక్షిణాది రాష్ట్రాల ప్రయత్నం చేస్తున్నాయి అన్నది విశ్లేషకుల వాదన. కానీ ప్రభుత్వ విధానాలు మారితే.. అంటే కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం గనక మారి.. తన విధానాలు మార్చుకున్నట్లు అయితే అప్పుడు పరిస్థితి ఏంటి? అనేది మరో ప్రశ్న. ప్రభుత్వాలు ఎప్పుడూ శాశ్వతం కాదు. నాయకులు ఎప్పుడూ శాశ్వతం కాదు. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి.

విధానాలు కూడా మారిపోతూ ఉంటాయి. కాబట్టి, జనాభా పెరుగుదల విషయంలో ఆచితూచి అడుగులు వేయాల్సిందే తప్ప.. జనాభా పెరిగితే ఏదో జరిగిపోతుందని ఆశించడం వల్ల ప్రయోజనాలు లేదన్నది ప్రొఫెసర్లు, మేధావులు చెబుతున్న మాట. ఏదేమైనా ప్రస్తుతం చంద్రబాబు చేసిన ప్రకటన దీనికి సంబంధించిన అంశాలపై మాత్రం ప్రజల్లో విస్తృతస్థాయి చర్చ జరుగుతుంది. ఇప్పటికి కూడా చాలా కుటుంబాల్లో అధికంగా పిల్లలు ఉన్నటువంటి వారు ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే.

మధ్యతరగతి కుటుంబాలు కావచ్చు, దిగువ మధ్య తరగతి కుటుంబాలు కావచ్చు. అధికంగా పిల్లలు ఉన్న కుటుంబాలు మాత్రం.. ఇబ్బందులను ఎదుర్కొంటున్న మాట వాస్తవం. దీనిని బట్టి జనాభా విధానం పై ప్రభుత్వ ఎలాంటి చర్యలు తీసుకుంటు న్నానేది చూడాలి. ప్రస్తుతం అయితే..చంద్రబాబు జనాభా పెంపుపైనే ఎక్కువగా దృష్టి పెట్టారు.

## పాలసీలో పాదర్శకత...మద్యంలో నాణ్యత ఇదే ప్రభుత్వ విధానం

మొదటిపేజీ తరువాయి

2014 నుంచి 19 మధ్య అమలైన మద్యం పాలసీ ఎలా ఉంది.. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన విధానం పై అధ్యయనం చేసి నివేదికను ప్రజల ముందు ఉంచాలని సీఎం స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక అమలు చేసిన నూతన మద్యం పాలసీతో ఏపీ రెవెన్యూ పెరిగిందని స్పష్టం చేశారు. గతంలో పొరుగు రాష్ట్రాలకు తరలిపోయిన ఆదాయం ఇప్పుడు రికవరీ వచ్చిందని అన్నారు. గతంలో జే బ్రాండ్ల కారణంగా గంజాయికి, డ్రగ్స్ కు అలవాటు పడ్డారని ..ప్రజారోగ్యంపై తీవ్రంగా ప్రభావం పడిందని అన్నారు. అలాగే స్వార్ధం కోసం గత పాలకులు తెచ్చిన సొంత బ్రాండ్లు ఇప్పుడు కనిపించకుండా పోయాయని అన్నారు. ప్రజలు కూడా దీన్ని గుర్తించారని అన్నారు. మార్కెట్ లో ఉన్నవి ప్రముఖ బ్రాండ్లేగత ప్రభుత్వ హయాంలో విక్రయించిన నకిలీ మద్యం బ్రాండ్లను ఎంత వరకు అరికట్టారని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాసిరకమైన బ్రాండ్లు ఇంకా ఏమైనా మార్కెట్ లో కొనసాగుతున్నాయా అని సీఎం ఆరా తీశారు. గతంలో విస్తృత స్థాయిలో విక్రయించిన అనామక మద్యం బ్రాండ్లు నూతన పాలసీ అమలు పూర్తిగా తగ్గినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం అన్ని ప్రముఖ బ్రాండ్లు ఇప్పుడు మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. గతంలో మార్కెట్లో 68 శాతం మేర అనామక బ్రాండ్లకు చెందిన మద్యమే అందుబాటులో ఉండేదని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ నాసిరకం బ్రాండ్ల విక్రయం జరక్కుండా చూస్తున్నామని అధికారులు సీఎంకు తెలియచేశారు. దేశీయ, విదేశీ కంపెనీలకు చెందిన ప్రముఖ బ్రాండ్లన్నీ ఏపీ మార్కెట్ లో కొనుగోలు దారులకు అందుబాటులో ఉన్నాయని వివరించారు. చరిత్రలో తొలిసారి తగ్గిన మద్యం ధరలుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ అమలు అనంతరం అబ్కారీ శాఖ చరిత్రలో తొలిసారి మద్యం ధరలు దిగి వచ్చాయి. మద్యం పై గతంతో పోలిస్తే కనీసం రూ.10 – 100 వరకూ ధరలు తగ్గినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

పేద ప్రజల జేబులు కొల్లగొట్టేలా ప్రభుత్వం వ్యవహరించకూడదు, దోపిడీ ఉండకూడదు అనే ఉద్దేశ్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యం ధరలు తగ్గించామని సిఎం అన్నారు. ఈ కారణంగా ప్రతీ నెలా కొనుగోలు దారులపై రూ. 116 కోట్ల రూపాయల మేర భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు తో పోలిస్తే ఏపీలో విక్రయిస్తున్న టాప్ 30 బ్రాండ్ల మద్యం ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. మరోవైపు పర్మిట్ రూమ్ లను అనుమతించే అంశంపై కమిటీ అధ్యయనం చేసిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పర్మిట్ రూంలు లేకపోవడం వల్ల ఎక్కడ పడితే అక్కడ మద్యం తాగుతున్నారని...ఇది సమస్యలకు కారణం అవుతుందని అధికారులు వివరించారు. దీన్ని నివారించేందుకు పెద్ద ఎత్తున కేసులు నమోదు చేస్తున్నా...పూర్తి గా నివారించ లేకపోతున్నామని...పర్మిట్ రూంలు ఇచ్చి...అక్కడి వరకే పరిమితం చేస్తే మంచిది అధికారులు వివరించారు. అలాగే పర్యాటక రంగానికి ఊతమిచ్చేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లోనూ మైక్రో బ్రూవరీలను అనుమతించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎక్సైజ్ ఐ ద్వారా డేగకన్ను పెట్టండిఅబ్కారీ శాఖ లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలు చేసి ట్రేస్ అండ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

డిస్టిలరీల నుంచి బెవరేజెస్ కార్పోరేషన్ వరకూ అలాగే దుకాణాల వరకూ వాహనాల కదలికలపై రియల్ టైమ్ లో ట్రాకింగ్ మెకానిజం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జీపీఎస్ పరికరాల ద్వారా మానిటర్ చేయాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే ఆన్ లైన్ నగదు లావాదేవీలను ప్రోత్సహించాలని డిజిటల్ లావాదేవీల విషయంలో ఎక్కడా రాజీ లేకుండా చూడాలని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఎక్కడా బెల్ట్ దుకాణాలు ఉండడానికి వీల్లేదని సీఎం తేల్చి చెప్పారు. డేటా అనలటిక్స్ ద్వారా ఎప్పటికప్పుడు దుకాణాల్లోని స్టాక్స్ పై కూడా అంచనాకు రావాలని పేర్కొన్నారు. బెల్లపు ఊట, నాటు సారా తయారీ లాంటి వాటిపై డ్రోన్స్ తో నియంత్రణ సాధించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ రెండో విడత రూ.600 కోట్లు విడుదల

మొదటిపేజీ తరువాయి

గత ఏడాది 2024 - 25 విద్యా సంవత్సరం సంబంధించి ప్రభుత్వం ఈ అదనపు మొత్తాన్ని విడుదల చేసింది. మొదటి విడతగా ఫీజు రీయంబర్స్మెంట్ కింద ఆయా కళాశాలలకు చెల్లించాల్సిన రూ.788 కోట్లను ఇప్పటికే ప్రభుత్వం చెల్లించింది. త్వరలో మరి కొద్ది రోజుల్లో మిగిలిన మొత్తం రూ.400 కోట్లను కూడా విడుదల చేసేందుకు ప్రణాళికలను రూపొందించింది. వైసిపి ప్రభుత్వం గతంలో విద్యార్థులకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించకపోవడంతో కూటమి ప్రభుత్వం ఆయా కళాశాలలకు ఇవ్వాల్సిన బకాయిలన్నింటినీ దశలవారీగా చెల్లిస్తామని విద్యాసంస్థలకు స్పష్టమైన హామీ ఇచ్చింది. ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి తేవద్దని ప్రభుత్వం ఆయా కళాశాలల యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలను ప్రభుత్వం జారీ చేసింది. విద్యార్థులను వారి తల్లిదండ్రులపై ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించింది. రాష్ట్రంలోని అన్ని కళాశాలల్లో చదివే విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగించకూడదన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తున్నామని ప్రభుత్వం పేర్కొంది. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివేలా రాష్ట్రంలో విద్యా ప్రమాణాల మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. విద్యా ప్రమాణాలు పెంచేందుకు నూతన ప్రణాళికలు, నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించింది.డీఎస్సీ ద్వారా 16347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మార్గం సుగమం:కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన రోజున ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగాన్ని తగ్గించేందుకు 16347 పోస్టుల భర్తీకి డీఎస్సీ ద్వారా ఎంపికకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. జూలై 2 వ తేదీ వరకు జరిగిన ఈ పరీక్షలకు ఫైనల్ డీఎస్సీ కూడా విడుదలైంది. ఇక స్క్రూటినీ తర్వాత ఆగస్టు నెలాఖరులోగా డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగం కల్పించే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వం చెబుతోంది. పరీక్షలు పారదర్శంగా నిర్వహించామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో చేపట్టామన్నారు. అర్హత గల వారికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇందులో పైరవీలకు తావు లేదన్నారు. ఎవరైనా నిరుద్యోగులు పైసలు ఇచ్చి మోసపోకూడదని నియామకాలు పారదర్శకంగా చేపడతామన్నారు. ఎవరు ఎలాంటి అపోహలకు పోవద్దని.. ఎవరినైనా నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని మంత్రి హెచ్చరించారు. తాము ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మబలికే వారి పట్ల నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మినీ అంగన్వాడీ కేంద్రాలకు మహర్దశ

మొదటిపేజీ తరువాయి

తాజా పరిణామంతో గత కొన్ని ఏళ్లుగా ప్రధాన అంగన్వాడీ కేంద్రాల్లో ఆయాకు చెల్లించే రూ.7 వేల వేతనంతో నెట్టుకు వస్తున్న మినీ అంగన్వాడీ కార్యకర్తలకు పదోన్నతి దక్కనుంది. గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాలు ఉన్నాయి. ప్రాజెక్టు పరిధిలో మొత్తం 269 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా.. ఇందులో 256 ప్రధాన కేంద్రాలు కాగా 13 మినీ కేంద్రాలు ఉన్నాయి.

ఈ 13 మినీ కేంద్రాలు ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా మారనున్నాయి. జీతంతో పాటు మరిన్ని సౌకర్యాలు చేకూరనున్నాయి. పదోన్నతి లభించే కేంద్రాలకు ఆయాలను సైతం ప్రభుత్వం నియమించనుంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మినీ అంగన్వాడీ కేంద్రాలకు పదోన్నతి లభించనుంది. ఈ మేరకు యంత్రాంగం కార్యచరణ సిద్ధం చేస్తోంది. ఇప్పటివరకు మినీ కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యకర్తలు రూ.7 వేలు వేతనం పొందుతున్నారు. వీరిని ప్రధాన కేంద్రాల్లోకి మార్చడంతో ఇకపై నెలకు రూ.11, 500 జీతం పెరగనుంది. ఆయా పోస్టులను భర్తీ చేస్తారు. దీంతో మరి కొందరికి ఉపాధి లభించనుంది. ఇదే సమయంలో అంగన్వాడీల్లో ఖాళీగా ఉన్న కార్యకర్తల పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. కనుమరుగైన కిషోర్ వికాసం పథకాన్ని పునః ప్రారంభించడం, సర్వీసు ఆధారంగా గ్రాట్యూటీ అమలు తాజాగా తీసుకున్న నిర్ణయాలు మినీ కేంద్రాల కార్యకర్తలకే కాకుండా బాలల వికాసం కూడా జరగనుంది.

బాల సంజీవని యాప్ 2.0:
పోషకాహారం లబ్ధిదారులకు పక్కాగా అందేలా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు కేంద్రాలకు వచ్చేలా.. సరుకులు పక్కదారి పట్టకుండా బాల సంజీవని యాప్ 2.0 ప్రవేశపెట్టారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ముఖ హాజరు(ఎఫ్ఏసి) వేస్తున్నారు. ఎంతమంది కేంద్రాలకు వచ్చారు అన్నది మొబైల్ ద్వారా ఫోటోలు తీసి అప్లోడ్ చేస్తున్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి మరో ముఖ ఆధారిత యాప్ అమల్లోకి తీసుకొస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన రెండు యాప్ ల్లోనూ లబ్ధిదారుల వివరాలను నమోదు చేస్తారు. కొన్ని కేంద్రాల్లో ఇప్పటికే ప్రయోగాత్మకంగా ప్రారంభించామని, మధ్యాహ్న భోజన సమయంలో ఫోటో తీసి వివరాలను పోషణ్ ట్రాకరులో నమోదు చేస్తామని గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఇంచార్జి సిడిపిఓ భారతి 'ప్రజా భూమి' ప్రతినిధికి తెలిపారు

## గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నుంచి ప్రకటన వెలువడింది. వారు బాధ్యతలు స్వీకరించిన తేదీల నుంచే ఈ నియామకాలు అమలులోకి వస్తాయని ప్రకటనలో పేర్కొంది.

ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా

తెలుగు రాష్ట్రాల్లోని సీనియర్ రాజకీయ నేతల్లో అశోక్ గజపతిరాజు ఒకరు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఆయన విజయం సాధించారు. 1978లో తొలిసారి జనతా పార్టీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించిన అశోక్, ఆ తర్వాత టీడీపీలో చేరారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలుపొందారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో టీడీపీ తరఫున విజయం సాధించారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ చేసి జయకేతనం ఎగురవేసి కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

దివంగత ఎన్టీఆర్, చంద్రబాబు మంత్రివర్గాల్లో అశోక్‌గజపతిరాజు పలు కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్టీఆర్ హయాంలో ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖల మంత్రిగా, చంద్రబాబు హయాంలో ఆర్థిక, శాసనసభ వ్యవహారాలు, రెవెన్యూ శాఖల మంత్రిగా విధులు నిర్వర్తించారు. చాలా కాలంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా గెలుపొందారు.

ముగిసిన బండారు దత్తాత్రేయ గవర్నర్ ప్రస్థానం

మరోవైపు గవర్నర్‌గా బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. 2019 నుంచి 2025 వరకు ఆయన గవర్నర్‌గా పనిచేశారు. 2019లో హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా నియామకమైన ఆయన, ఏడాదిన్నరపాటు సేవలు అందించారు. అనంతరం హరియాణా గవర్నర్‌గా దత్తాత్రేయ నియామకమయ్యారు. అక్కడ దాదాపు నాలుగేళ్లపాటు సేవలందించించారు. గతంలో ఆయన 2014 నుంచి 2019 వరకు తెలంగాణలోని సికింద్రాబాద్ నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఉన్నారు.

ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్ ప్రస్థానం

ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్ బంగాల్లోని హావ్‌డాకు చెందినవారు. ఆయన 1999 నుంచి 2002 వరకు బంగాల్ బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2023లో హావ్‌డా లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు.

బంగాల్‌లో సంఘ్, బీజేపీ మూలాలను బలోపేతం చేయడంలో అషిమ్ కుమార్ ఘోష్ ముఖ్యమైన పాత్ర పోషించారని చెబుతారు. ఆయన ప్రస్తుతం బంగాల్‌లోని పార్టీ మార్గదర్శక్ మండల్‌లో ఉన్నారు.

కవిందర్ గుప్తా రాజకీయ జీవితం

కవిందర్ గుప్తా జమ్మూ కశ్మీర్‌లోని బీజేపీ అగ్ర నాయకుల్లో ఒకరు. 1993 నుంచి 1998 వరకు భారతీయ యువ మోర్చా జమ్మూ కశ్మీర్ విభాగానికి అధ్యక్షుడిగా ఉన్నారు. ఆ తర్వాత 2005 నుంచి 2010 వరకు వరుసగా మూడుసార్లు జమ్మూ నగర మేయర్‌గా ఎన్నికయ్యారు. అనంతరం 2014లో జరిగిన జమ్మూ కశ్మీర్ శాసనసభ ఎన్నికల్లో గాంధీనగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

2015 మార్చి 19న జమ్మూ కశ్మీర్ శాసనసభ స్పీకర్‌గా నియమితులయ్యారు. 2018 ఏప్రిల్ 30న జమ్మూ కశ్మీర్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగాను బాధ్యతలు చేపట్టారు. 2018 జూన్ 19న, బీజేపీ- పీడీపీతో పొత్తును తెంచుకోవడంతో గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన 51 రోజుల తర్వాత ఉప ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

## ఇది దగాకోరు, దివాళా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

దాడికి గురైన రాముపై తిరిగి తప్పుడు కేసు నమోదు చేసిన పోలీసులను కచ్చితంగా కోర్టుకీడ్చుతామని హెచ్చరించారు.

ఇంకా ఆయనేమన్నారంటే... తప్పుడు కేసులపై న్యాయస్థానాల్లో నిలబెడతాం

జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఉప్పాల హారిక ఆమె భర్త కారులో వెనుక సీటులో కూర్చుని ఉన్నారు. ముందు సీటులో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.

కొడాలి నాని ఫ్లెక్సీ చించే క్రమంలో టీడీపీ మహిళా నేతకు దెబ్బ తగిలితే కట్టుకట్టుకున్న విజువల్స్ కూడా ఉన్నాయి. ఆమె నాని బ్యానర్ పైకి ఎగబాకి కోసే క్రమంలో దెబ్బ తగిలింది. చివరకు టీడీపీ ఛానెల్స్ లో కూడా రికార్డు అయి ఉన్నాయి. ఇవాళ కారు వెనుక సీటులో కూర్చొంటే కారుతో ఢీకొట్టారని కేసు పెట్టడం చూస్తుంటే ఇంత కన్నా దగాకోరు ప్రభుత్వం, దివాళా ప్రభుత్వం, సైకో ప్రభుత్వం చరిత్రలో ఇంత వరకు ఎక్కడా లేదు.రాముని తప్పుడు కేసులో అరెస్టు చేస్తే న్యాయపోరాటం చేస్తాం. తప్పుడు కేసులు నమోదు చేస్తున్న పోలీసులు వాటి ద్వారా చర్యలు చేపడితే తప్పుడు కేసులు నమోదు చేస్తున్న పోలీసులు, ప్రభుత్వాన్ని కచ్చితంగా కోర్టుకీడ్చుతాం. మా దగ్గర ఉన్న విజువల్స్ సాక్ష్యాధారాలతో సహా అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళ్తాం. న్యాయస్థానాల్లో మిమ్మల్ని నిలబెడతాం అని అన్నారు.

ప్రజాభూమి



## 16న అంగరంగ వైభవంగా ఈమా లైమ్ లైట్స్ అవార్డుల పండగ

### ప్రతిభావంతులైన కళాకారులకు పురస్కారాలు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ (విశాఖ) ఆధ్వర్యంలో ఈనెల 16న అంగరంగ వైభవంగా అవార్డుల పండగ జరుగునున్నట్లు కార్యక్రమ ప్రధాన స్పాన్సర్లు, కామాక్షి క్రాఫ్ట్ అధినేతలు గుట్ట,విల్లి వెంకటేష్, సిరి దంపతులు తెలిపారు. నగరంలోని ఎండాడలో గల తమ షోరూమ్ లో శనివారం సాయంత్రం జరిగిన విలేకరులు సమావేశంలో వెల్లడించారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ లైమ్ లైట్ అవార్డ్స్ 2025 వేడుకలను సాగర తీరాన గల గాదిరాజు ప్యాలెస్ లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంతోమంది నగరపుర ప్రముఖులను, టూరిజం శాఖ అధికారులు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి తదితరులను ముఖ్య, గౌరవ అతిథులుగా ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ అవార్డుల ఫంక్షన్ లో పలు కేటగిరీల్లో నిష్ణాతులు అయిన, ప్రతిభావంతులు అయిన కళాకారులను, టెక్నీషియన్లను,, ఈవెంట్ రంగంలో అత్యద్భుతమైన అనుభవం ఉన్న సీనియర్లను సత్కరించుకోవడం జరుగుతుందని వెంకటేష్, సిరి దంపతులు చెప్పారు. ఆద్యంతం ఈ అవార్డుల వేడుక అందర్నీ అలరిస్తుందని, అత్యద్భుతంగా ఆనందింప చేస్తుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఈమా ఉపాధ్యక్షుడు సురేష్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి జి ఎన్ రాజు, సంయుక్త కార్యదర్శి సంతోష్ కుమార్ , కోశాధికారి కామేష్ పాలూరి, కార్యవర్గ సభ్యులు ఆనంద్, ఆశా పట్నాయక్, జగదీష్, పాల్గొన్నారు.

## రూ.2.90 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మేయర్ శంకుస్థాపన

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



జీవీఎంసీ పరిధిలో ఉన్న ప్రతి వార్డును అంచెలంచెలు గా అభివృద్ధి చేయడం జరుగుచున్నదని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన గాజువాక జోన్ 79 వ వార్డు పరిధిలోని ప్రశాంతినగర్, అగనపూడి, గొల్లలపాలెం బరియల్ గ్రౌండ్, వేపగుంట కె .ఎస్.ఎన్.నగర్ తదితర ప్రాంతాలలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ. 2.90 కోట్లతో వి ఆర్ సి సి కాలువలు బీటీ రోడ్ల నిర్మాణానికి గాజువాక శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖలోని ప్రతి వార్డును అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, విశాఖ నగర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, విశాఖ నగరాన్ని అభివృద్ధిపరిచి పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ నగరం పై ప్రత్యేక దృష్టి సారించారని , ఆ దిశగా వార్డులలో ప్రజలకు అవసరమగు మౌలిక సదుపాయాలు కల్పించుట, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని మేయర్ తెలిపారు. కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు విన్నపం మేరకు వార్డులో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 2. 9 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు గాజువాక శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేసామన్నారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ గాజువాకను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, జీవీఎంసీ నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నవని, 79 వ వార్డులో దాదాపు 2.90 కోట్ల రూపాయలతో తారు రోడ్లు, వి ఆర్ సి సి కాలువలు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొండా జగన్నాథం, ఇల్లపు వరలక్ష్మి, జీవీఎంసీ 6వ జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్. శేషాద్రి, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు ఎమ్.ఆర్.ఎస్ అప్పారావు, సహాయక ఇంజనీరు కేదార్ నాథ్, పలువురు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి సోనో వాల్ కు అప్పన్న చందన ప్రసాదం

### ఘనంగా సత్కారం,, కార్మికుల సమస్యలపై వినతి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



నగరానికి వచ్చిన కేంద్ర పోర్టులు వాటర్ వేస్ శాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్ ను సోమవారం విశాఖ పోర్ట్ ట్రస్ట్ సలహా మండలి కమిటీ మాజీ సభ్యులు, నావెల్ డాక్ యార్డ్ కేటిబి అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని ఘనంగా సత్కరించిన శ్రీను బాబు సింహాద్రి నాథుడు చందన ప్రసాదం అందజేశారు. అలాగే సింహాచలం ఆలయ విశిష్టతను కేంద్ర మంత్రి కి శ్రీనుబాబు తెలియజేశారు. దేశంలోనే రెండు అవతారాలు కలయిక గల సింహాద్రి నాధుడు అత్యంత మహిమాన్వితుడని తెలియజేయగా మంత్రి స్వామికి సంబంధించిన అన్ని విషయాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. అనంతరం పోర్ట్ లో పర్మినెంట్ కాకుండా ఉన్న కొంత మంది మేస్త్రి లు, కార్మికుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## ఆక్రమణకు గురైన విశ్వేశ్వరస్వామి దేవస్థానం స్థలం స్వాధీనం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖపట్నం నగరం సూర్యాబాగ్ లో వేంచేసియున్న శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం హక్కుభుక్తం మెయిన్ రోడ్, దేవస్థానం సమీపం, టి.ఎస్.నెం.1665 లో గల 78 చదరపు అడుగుల ఖాళీ స్థలంను ఎ.పి. ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ కోర్టు ఆదేశాల మేరకు ఆక్రమణ దారులనుండి దేవాదాయశాఖ అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఆక్రమణకు సంబంధించి దేవస్థానం వారు ఓ.ఎ. నెం. 1504/2010 ప్రకారం ఎండోమెంట్స్ ట్రిబ్యునల్లో కేసు ఫైల్ చేయగా దేవస్థానంనకు అనుకూలంగా తీర్పు రావడంతో సదరు స్థలంలో నున్న ఆక్రమణదారుడు దేవాదాయశాఖ జిల్లా అధికారిణి టి. అన్నపూర్ణ, దేవాలయ మేనేజర్ ఎ.దేముళ్ళకు సదరు ఖాళీ స్థలంను అప్పగించారు.ఈ సందర్భంగా దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ టి. అన్నపూర్ణ మాట్లాడుతూ సదరు స్థలంను వెంటనే టెండర్ కం బహిరంగ వేలం పాట ద్వారా లీజు కిచ్చుటకు తగు ఏర్పాట్లు చేయవలసిందిగా మేనేజర్ను సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గాలమ్మ ఆలయ ఈఓ శేఖర్ బాబు దేవాదాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పనిసరి లైసెన్సులు కలిగి ఉండాలి :సీఐ చాంద్ భాష

ప్రజాభూమి, పులివెందుల



వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సులు తప్పనిసరిగాకలిగి ఉండాలని సిఐ చాంద్ భాషా అన్నారు.సోమవారం పట్టణములోని జేఎన్టీయూ కాలేజీ సమీపంలో సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనాలను తనిఖీ నిర్వహించారు. లైసెన్సులు లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు బండిలో లైసెన్సులు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్ బాలుర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. బైక్ రేసింగ్ చేస్తున్న యువత ను ఆపి ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో సిబ్బందిపాల్గొన్నారు.

## రేపటి నుంచి సమ్మెలోకి మున్సిపల్ కార్మికులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

తమ సమస్యల పరిష్కారం కోసం పలు ఆందోళనలు చేసినా ప్రభుత్వానికి పలుమార్లువిన్నవించినా స్పందన కరువైన నేపథ్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులుబుధవారం నుండి సమ్మెలోకి వెళ్లానున్నారు. మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియూ) ఆధ్వర్యంలో ఇప్పటికే పలు దశల్లో ఉద్యమించిన కార్మికులు విధిలేని పరిస్థితుల్లో ముందుగానే ప్రకటించిన విధంగా ఫెడరేషన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు ఉపక్రమించారు. ఇంజినీరింగ్ కార్మికులకు జిఓ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలకు జిఓలు జారీ చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యూటీ అమలు చేయాలనే కార్మికుల ప్రధాన డిమాండ్లుగా ఉన్నాయి. వీటితోపాటు అన్ని రకాల నిత్యావసరాల ధరలు పెరిగిన నేపథ్యంలో కనీస వేతనం రూ.26 ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సమ్మె నేపథ్యంలో పట్టణాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. నీటి సరఫరా, ఇతర సేవలకూ అవాంతరం ఏర్పడనుంది. అయితే తమ ఇబ్బందులను అర్థం చేసుకుని ప్రజలు తమ సమ్మెకు మద్దతుగా నిలవాలని, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు సహకరించాలని ప్రజలకు కార్మికులు విజ్ఞప్తి చేశారు.




**21వ రోజుకు చేరిన దీక్షలు:** మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సమస్యల పరిష్కారం కోసం చేట్టిన దీక్షలు సోమవారం నాటికి 21వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏ పి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిన్ ఫెడరేషన్ కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ, గత 21 రోజుల నుంచి శాంతియుతంగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు చేస్తున్నా పాలకులు, అధికారులు ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదన్నారు. విధి లేని పరిస్థితిలో తాము విధులు బహిష్కరించి సమ్మెలోకి వెళుతున్నామన్నారు. ప్రధాన సమస్యలతో పాటు స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామన్నారు. దీక్షల్లో ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిన్ ఫెడరేషన్ అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి ఆనంద్, నాయకులు రామచంద్ర, బాబయ్య, మూర్తి, శంకర, చంద్రశేఖర్, కుమార్, బాలాజీ, చంద్ర, మూర్తి, కవితమ్మ, గంగ రత్నమ్మ, శోభమ్మ, ఓబులమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## దోసలుడికి, సంగాల గ్రామాల్లో..సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

మండల పరిధిలోని దోసలుడికి, సంగాల గ్రామాల్లో సోమవారం తెలుగుదేశం పార్టీ చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హాజరైన స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయా గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక పింఛను పథకం, తల్లికి వందనం పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్ అర్హులందరికీ వర్తించాయా..? లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల్లో ఒక్కొక్కటి అమలు చేస్తూ వస్తున్నారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ



పథకం కింద రైతుల ఖాతాల్లో మూడు విడతలుగా త్వరలో జమ అవుతాయన్నారు.ఆగస్టు 15 తేదీన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేయనున్నారు. ఇంకా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వ హయాంలో అమలు కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

### -'సుపరిపాలనలో తొలి అడుగు' లో టిడిపి నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని చైర్మన్ రమేష్ కుమార్ వార్డు పరిధిలో ఉన్న ధర్మపురంలో ఇంటింటా ప్రజా సంక్షేమం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నాయకులతో కలిసి ధర్మపురంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ఆరు పథకాలను సంపూర్ణంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నారని, ఇప్పటికే నిరుద్యోగ యువత కోసం డీఎస్సీ నిర్వహించడం,



వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు రూ.3000 నుండి రూ. 4000 పెంచడం, తల్లికి వందనం పథకం కింద చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు 15 వేల రూపాయలు తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తారని, మిగిలిన పథకాలు కూడా త్వరలో అమలు చేయడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వివరించారు. వార్డుల్లో, గ్రామంలో ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆర్ఎంఎస్ షఫీవుల్లా, అమర్నాథ్, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు షబ్బీర్, ఆశ్వర్థ, ఇర్షాద్ , తిరుపతయ్య, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభ్యాసంపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పిల్లల విద్యాభ్యాసం పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని సువర్ణ భారతీ జూనియర్ కరళాశాల ఎఓ అనిల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం హిందూపురం రూరల్ మండలం పూలకుంట వద్ద ఉన్న సువర్ణ భారతి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రవీంద్ర రెడ్డి అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి తొలి గురువు తల్లి అని, ఆ తర్వాత స్థానం ఉపాధ్యాయుడిదేనన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం తల్లిదండ్రులు, అధ్యాపకులు కలిసి చర్చించుకుని విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచాలన్నదేనని తెలిపారు. కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ల్యాబ్, ఇతర సౌకర్యాలను కల్పించామన్నారు. దీంతో పాటు చదువులో సామర్థ్యం ఉన్న విద్యార్థులకు



ప్రత్యేక తరగతులను నిర్వహించి వారి సామర్థ్యాన్ని పెంచుతున్నామన్నారు. ఇంటర్ విద్యకు సంబంధించిన విద్యతో పాటు ఐఐటి, నీట్, ఎంసెట్, కే సెట్, తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. అధ్యాపకులను, యాజమాన్యం పిల్లల పట్ల చూపుతున్న శ్రద్ధకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షామీర్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో పూర్తి స్థాయిలో అన్నప్రసాద వితరణకు చర్యలు :టిటిడి ఈవో జై శ్యామలరావు

ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో భక్తులకు పూర్తి స్థాయిలో అన్నప్రసాద వితరణకు చర్యలు చేపట్టాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని కార్యానిర్వాహణాధికారి ఛాంబర్ లో జేఈవో వి. వీరబ్రహ్మంతో కలిసి సోమవారం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఒంటిమిట్టలో ఏప్రిల్ 11వ తేదీన జరిగిన శ్రీకోదండరామ స్వామి కల్యాణోత్సవంలో ముఖ్యమంత్రి వర్యులునారా చంద్రబాబు నాయుడు తిరుమల తరహాలో ఒంటిమిట్టలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఒంటిమిట్టలో భక్తులకు పూర్తి స్థాయిలో అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు



చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈవో ఆదేశించారు . ఆలయం వద్ద ప్రస్తుతం తాత్కాలికంగా జర్మన్ షెడ్స్ ఏర్పాటు చేసి ఆగస్టు మాసం నుండి అన్నప్రసాదాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు ఇంజనీరింగ్, అన్నప్రసాదాల విభాగం అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. అన్నప్రసాదాల వితరణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వంట సామాగ్రి, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, సీఈ టివి సత్యనారాయణ, ఎస్.ఈలు జగదీశ్వర్ రెడ్డి, మనోహరం, అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్య స్పందించిన మంత్రి, ఆర్థిక సహాయం అందించిన వైనం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ఇటీవల ధర్మవరం పట్టణంలో ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ మూడు రోజులు పాటు పాదయాత్ర చేశారు.ఈ పాదయాత్రలో భాగంగా తిక్క స్వామి నగర్ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు అక్కడ నివాసముంటున్న ప్రేమ్ కుమార్ అనే యువకుడు మంత్రిని ప్రత్యక్షంగా కలిసి తన కాలు ఇంజురీతో తీవ్ర ఆవేదన పడుతున్నారని గాయమైన స్థానంలో ఉబ్బరం వచ్చిందని తిరుపతి రుయా ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నట్లు మంత్రికి వివరించడం జరిగింది.దీంతో మంత్రి అనుచరులు కు



మంత్రి ఆదేశం ప్రకారం యువకుడిని బాధను అర్థం చేసుకున్న సత్య కుమార్ ఫోన్ లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించేందుకు తగిన ఆదేశాలను జారీ చేస్తూ వైద్యంతో పాటు ప్రయాణ ఖర్చుల విషయంలో ఆర్థిక సహాయాన్ని మంత్రి తరఫున బిజెపి శ్రేణులు అందించడం జరిగింది.దీంతో బాధితుడు మంత్రికి కృతజ్ఞతలను తెలియజేశారు.

## ఘనంగా మంత్రి సత్యకుమార్ తనయుడు రిషి అద్వానీ జన్మదిన వేడుకలు

### కొత్తపేట సాయిబాబా దేవాలయంలో వృద్ధులకు అనాధలకు అన్నదానం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల సాయిబాబా దేవాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తనయుడు రిషి అద్వానీ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అక్కడ ఉన్న వృద్ధులకు అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రిషి అద్వాని జన్మదినం సందర్భంగా సాయిబాబా గుడి ఆవరణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కు తోడ్పాటు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తన తండ్రి సత్యకుమార్ లాగే రిషి అద్వానీ కూడా చాలా ప్రతిభావంతుడని, చాలా చురుకుగా ఉంటాడని అన్నారు.రిషి అద్వానీ నిండు నూరేళ్ల



ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఉన్నత స్థాయి చదువులు చదువుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, చంద్రమౌళి,నబి రసూల్, నాగభూషణం, మల్లికార్జున,ప్రవీణ్ కుమార్,చెన్నా ఆదినారాయణ, గంజి నాగరాజు, మధు,ఓం ప్రకాష్, మహేష్,దామోదర పోరాళ్ల, వరలక్ష్మి, భాను,విజయలక్ష్మి,మంజుల బాయి,జయలక్ష్మి, ప్రదీప్,బండ్లపల్లి రాజా,ఈశ్వర్ నాయక్,బిల్లే చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాధిత కుటుంబానికి సహాయం అందించిన మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్





ప్రజాభూమి , వేలేరుపాడు

ఇటీవల మల్లారం గ్రామంలో అగ్ని ప్రమాదం లో సర్వం కోల్పోయిన కుటుంబానికి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పలు రకాల సహాయాలను సోమవారం అందించారు. ఆశ వర్కర్ గా పనిచేస్తున్న పదం మేరీ నష్టపోయిన సంగతిని తెలుసుకున్న యూనియన్ సభ్యులు, తమ వంతు సహాయంగా, వంట సామాగ్రి, మంచం ,25 కేజీల బియ్యం, ఐదు కేజీల నూనె, కూరగాయలు, దుప్పట్లు, బట్టలు ,గ్యాస్ స్టవ్, పప్పులు, కిరాణా సరుకులు,20500 రూపాయల నగదు ను అందించారు. అందించిన వారిలో రాష్ట్ర సహాయ కార్యదర్శి పూసం వెంకటేశ్వరరావు, కోరం ప్రసాద్ ,సున్నం శ్రీరాములు దొర ,తదితరులంతా ఉన్నారు. ఇదే సందర్భంగా రుద్రంకోట గ్రామానికి చెందిన ప్రముఖులు పలివెల రాజారావు (రాజు) వేరేగా వెయ్యి రూపాయలు నగదు, కిరాణా సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ అగతా సమక్షంలో మేరీకి అందజేశారు. ఏఎన్ఎంలు ఉషారాణి, తబిత, శివపార్వతి ,శివకుమారి, మంగవేణి తదితరులంతా ఉన్నారు.

# ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

ప్రజాభూమి , జీలుగుమిల్లి.



ఏలూరు సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల సమావేశ మందిరంలో సోమవారం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా 42 ప్రముఖ కంపెనీల ద్వారా 3500 పైగా యువతి యువకులకు ఉద్యోగ కల్పన కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో స్కిల్ డెవలప్మెంట్ శాఖ ద్వారా నిరుద్యోగ యువతకి ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయింది అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా వస్తున్నాయని, మొదటి ప్రయత్నంలో రాకపోయినా రెండు మూడు ప్రయత్నాల్లో తప్పక ఉద్యోగం లభిస్తుందని జాబ్ మేళా అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీల మేరకు దానికి అనుగుణంగా ఈ ఉద్యోగ మేళాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.

# పీజీఆర్ఎస్‌ను ప్రజలు సద్వినియోగించుకోవాలి

ప్రజాభూమి, కామవరపుకోట



మండల ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగించుకోవాలని ఎంపీడీవో ఎం. సురళకుమారి సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మండలంలోని పలువురు అధికారులు పాల్గొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా తమ గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సోమవారం పీజీఆర్ఎస్‌లో ఒక ఫిర్యాదు వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరళకుమారి, ఎమ్మార్వో ఎలీషా, వ్యవసాయ శాఖాధికారి ముత్యాలరావు, ఏపీవో మల్లేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెద్ద వాగు మరమ్మతులు చేసి రైతాంగాన్ని ఆదుకోండి : ప్రజా పందా..

ప్రజాభూమి, వేలేరుపాడు



పెద్ద వాగు ప్రాజెక్టు మరమ్మతులు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద డిమాండ్ చేసింది. సోమవారం చాగరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ, గత సంవత్సరం వరదల్లో ధ్వంసం అయిన పెద్దవాగు ప్రాజెక్టును మరమ్మతులు చేసే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించటం సమంజసం కాదన్నారు. ఈ ప్రాజెక్టు ఉండటానికి తెలంగాణ పరిధిలో ఉన్నప్పటికీ ఆయకట్టు భూమి అంతా ఆంధ్రాలో ఉందని, ఈ ప్రాజెక్టుపై ఆధారపడిన రైతాంగం ఎంతగానో నష్టపోతుందని, 16 వేల ఎకరాలకు నీరందాల్సిన ఈ ప్రాజెక్టును మరమ్మత్తు చేయకపోవడంతో రైతాంగమంతా తీరని నష్టం భరించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇరు రాష్ట్రాలు సమన్వాయంతో ప్రాజెక్టును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సిరికొండ రామారావు, గడ్డల ముత్యాలరావు, కట్టం వీరస్వామి, రంగమ్మ ,రత్తమ్మ, విజయ ,సత్తిబాబు, బుచ్చయ్య, రాముడు, ధర్మయ్య తదితరులంతా ఉన్నారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్స్ కి ట్రైనింగ్ :ఫారం సిక్స్, సెవెన్ పై అవగాహన


ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం ఎంపీడీఓ కార్యాలయం నందు ఎలక్షన్స్ కి సంబందించిన ట్రయినింగ్ క్లాస్ నిర్వహించారు. ట్రయినింగ్ కి జీలుగుమిల్లి తహసీల్దార్ ఉదయ్, మరియు ట్రైనర్ ప్రవీణ్ మాట్లాడుతూ కొత్తగా ఓటర్లు నమోదు చేసేటప్పుడు ఆగస్టు తీసుకోవాలని సూచించారు. ఫారం సిక్స్, ఫారం సెవెన్ ను జాగ్రత్తగా చూసుకుని చేర్పులు మార్పులు చేయాలని అన్నారు. ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శికాలను తూచా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమం కి మండలంలోని 32 మంది వివిధ సచివాలయాలకు చెందిన సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, కార్యదర్శులు శిక్షణ పొందారు.

# రెగ్యులర్ ఎంఈఓ ని నియమించండి (ఎంపీపీ కారం లక్ష్మి)

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో తాత్కాలిక ఎంఈఓ రెండు మూడు సార్లు పరిశీలించిన ఎప్పుడూ కూడా ఆఫీసులో ఉండడం లేదని, ఎంపీపీ కాలం లక్ష్మి ఆరోపించారు. సోమవారం ఎంపీపీ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ తాత్కాలిక ఎంఈఓ విధులు సక్రమంగా నిర్వహించక పోవడం వల్ల విద్యా వ్యవస్థ కుంటు పడుతుందని, తక్షణమే రెగ్యులర్ ఎంఈఓ ను నియమించాలని అన్నారు. మండలంలో పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఒకే ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులకు చదువులు సక్రమంగా సాగట్లేదని చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులను ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మాట్లాడి వారిని బడిలో చేర్చాలని, ఉపాధ్యాయుల కొరత మండలంలో ఎక్కువగా ఉందని తక్షణమే ఉపాధ్యాయులను భర్తీ చేయాలని. ఎంపీపీ డిమాండ్ చేశారు.

# యువతీ, యువకులకు 20 లక్షలు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ 42 ప్రముఖ కంపెనీలు ద్వారా 3,500 పైగా ఉద్యోగాలు.**





ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి. స్థానిక సిఆర్ రెడ్డి ఇంజనీరింగు కళాశాల సమావేశ మందిరంలో సోమవారం ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా 42 ప్రముఖ కంపెనీలు ద్వారా 3,500 పైగా యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షలు ఉద్యోగాలు యువతీ, యువకులు కల్పించుటయే లక్ష్యంగా జిల్లాలో అన్ని నియోజక వర్గాలలో 42 జాబు మేళాలు నిర్వహించి,2,400 ఉద్యోగాలు కల్పించామని అన్నారు.పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ బిజీ షెడ్యూల్ అయినా ఏలూరు పర్యటనకు వచ్చినప్పుడల్లా ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు.ఈ రోజున 42 ప్రముఖ కంపెనీలు ద్వారా 3,500 పైగా ఉద్యోగాలు కల్పించడం శుభపరిణామం అన్నారు. మొదటగా వచ్చిన జాబు జీవితానికి తొలిమెట్టుగా భావించి మంచి అనుభవం పొంది భవిషత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని అన్నారు.సాయంత్రం వరకు కంపెనీలు ప్రతినిధులు ఉంటారని ప్రతి ఒక్కరూ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగం పొందాలని అన్నారు.సిఆర్ రెడ్డి కళాశాల వారు ఉద్యోగ మేళాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి వారిని అభినందించారు.ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు విద్య, ఉపాధి ఉద్యోగ అవకాశాలకు కల్పించుటకు ప్రత్యేక దృష్టి పెట్టిందని అందుకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రతి నియోజక వర్గంలో ఉద్యోగ మేళాలను నిర్వహిస్తుందని యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మెగా జాబు మేళా యువతీ యువకులు జీవితాల్లో వెలుగులు నింపుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంటు పరిధిలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కృషి అభినందనీయం అన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ( చంటి) మాట్లాడుతూ.ఎన్డీఏ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంటు ద్వారా జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా వస్తున్నాయని,తొలి ప్రయత్నంలో రాకపోయినా రెండు, మూడు ప్రయత్నాలలో తప్పక జాబు వస్తుందని జాబు మేళా నిరంతర ప్రక్రియ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపి ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు, హుడా చైర్మన్ పెద్దిబోయిన శివ ప్రసాదు,జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి యన్.జితేంద్రబాబు,సిఆర్ రెడ్డి కళాశాల సెక్రటరీ డా.యం.బి. యస్.వి.ప్రసాదు, కరస్పాండెంటు జాస్తి మల్లిఖార్జునుడు, ప్రిన్సిపాల్ డా.కె.వెంకటేశ్వర రావు,జిల్లా ప్లేస్మెంటు అధికారి కె.ప్రవీణ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కో- ఆర్డినేటర్లు వి.రవిశ్యామ్, కె.రాంబాబు, వి.కిషోర్,కార్తీక్,రామ కృష్ణ,నాగరాజు, రామ కృష్ణ నాయుడు,సురేష్, సత్యనారాయణ,శ్యామ్ భూషణ్,వివిధ కంపెనీల ప్రతినిధులు,వారి టెక్నికల్ బృందం,నిరుద్యోగ యువత వారి కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి.. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదు..

## పిజి ఆర్ఎస్ కు 389 అర్జీలు రాక జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పి జి ఆర్ ఎస్) లో ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రజల నుండి 389 అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించిన వారిలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి,డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్ . విజయ రాజు, జెడ్పి సీఈవో శ్రీహరి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎమ్. ముక్కంటి, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె భాస్కర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలీస్ శాఖకు సంబంధించి అందిన అర్జీలను చట్టపరిధిలో తగు న్యాయం చేయాలన్నారు. . కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంతకం కోసం 20వేలు రూపాయలు డిమాండ్ :కామవరపుకోట విద్యాశాఖలో అవినీతి జడలు విప్పుతుంది

## సంతకం కావాలంటే డబ్బు ఇవ్వవలసింది

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపు కోట మండల విద్యాశాఖ అవినీతిలో జడలు విప్పి నాట్యం చేస్తుందిఅనడానికి నేటి ఈ బాలుడి తండ్రి ఆవేదన. కామవరపుకోట విద్యాశాఖలో ఏళ్ల తరబడి డబ్బులు లేనిదే పని జరిగిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, విద్యార్థి సంతకాలకు వచ్చే వారి తల్లిదండ్రుల నుండి జలగలాగా పట్టిపీడిస్తున్న వైనం తేటతెల్లమైంది. ఏ స్కూల్ కి వెళ్ళినా ఎక్కడికైనా, కవర్ ముందు తీసుకున్న తర్వాత సమాధానం. ప్రిప్రదంగా ఎమ్మార్పీలను వాడుకున్నారు, తర్వాత ఆ స్కూల్లో ఒక మాస్టర్నీ కవరు కోసం వాడుకునేవారు. తర్వాత తరువాతే నేరుగానే తీసుకునేవారు. జిల్లాస్థాయిలో తన బంధువులు ఉండటంతో ఈ వ్యవహారం సాగుతూ వచ్చింది. డబ్బులు కోసం కొట్టుమిట్టాడు అనేదానికి కామవరపుకోట మండలం మంకినపల్లి గ్రామంలో కంచర్ల సత్యన్నారాయణ కుమారుడు ఈవ రిషి అనే విద్యార్థికి ఏలూరు జిల్లా గోపన్నపాలెం కేంద్రీయ విద్యాలయంలో చదువుచున్నాడు..

దానిలో భాగంగా ఎన్సిసి లో అర్హతకొరకు స్థానిక మండల విద్యా అధికారి సంతకం నిమిత్తం వెళ్లిన తండ్రి కి చేదు అనుభవం ఎదురయింది. విద్యా శాఖలో ఎంత డిమాండ్ చేస్తారని కలలో కూడా ఊహించలేదని వాపోయాడు.

మొదట నాకు దానిగురించి తెలియదు నేను సంతకం పెట్టను అని చెప్పిన ధారావోతు సుబ్బారావు.(విద్యకు సంబంధించిన అధికారి అయ్యుండి నాకు తెలియదు అనడం దీనికి సంకేతం)ఆ తండ్రి అక్కడే ఉండి మళ్ళి కొంచంసేపు బ్రతిమాలగా 20,000(ఇరువై వేలు) డబ్బులు ఇస్తే సంతకం పెడతాను అని చెప్పిన విద్యాశాఖ అధికారి.దానికి తండ్రి డబ్బులు లేక పెద్ద స్థానిక వ్యక్తితో ఆ అధికారికి రికమెండేషన్ చేపించాడు.మళ్ళి వెళ్లి విద్యాశాఖ అధికారిని అడగగా నాకు ఇప్పుడు కాలిలేదు నేను ఇప్పుడు పెట్టను అని దురుసు ప్రవర్తనతో నన్ను అవమానించేలా, హేళన చేసారు అని తండ్రి ఆవేదన వ్యక్తం చేసారు . దీనిపైన జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### ఆరోపణలు అవాస్తవం: ఎంఈవో సుబ్బారావు



తనపై వచ్చిన ఆరోపణలపై ఎంఈవో 1 సుబ్బారావు వివరణ ఇచ్చారు. తాను సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమం నుంచి వచ్చిన తర్వాత డీఈవో ఆదేశాల ప్రకారం పాత హర్షిత స్కూల్ టీసీలు ఇచ్చే క్రమంలో కాస్త బిజీగా ఉన్నానని తెలిపారు. ఆ టైంలో ఒక వ్యక్తి వచ్చి సంతకం కావాలని అడిగారని.. కొద్దిసేపు ఆగాలని సూచించగా.. తాను లంచం అడిగినట్టు ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

# రహదారుల పరిస్థితి పై కలెక్టర్ తో చింతలపూడి శాసన సభ్యులు సమీక్షా.

## నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులతో వినతి పత్రం

ప్రజాభూమి, కామవరపుకోట



చింతలపూడి రహదారుల దుస్థితి ని మెరుగు పరచలసిందిగా చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ని కోరారు, ఈ మేరకు కలెక్టర్ ఒకసారి బంగ్లా అధికారులతో పరిస్థితి ని సమీక్షించారు, చింతలపూడి – గురుబట్లగూడెం రోడ్ల నిర్మాణ పనులు,ఆగష్టు రెండవవారంలో రు. 4 కోట్ల వ్యయం తో, లింగపాలెం – పుప్పాలవారిగూడెం రహదారి ని కూడా రు. 1.50 లక్షల వ్యయం తో ,ఏలూరు –జంగారెడ్డిగూడెం రహదారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని, చింతలపూడి – ఏలూరు, మరియు ఏలూరు – జంగారెడ్డిగూడెం రోడ్లు తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టాలని, చింతలపూడి – మేడిశెట్టివారిపాలెం రోడ్ల నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్ వారు %=ఒదీ% అధికారులను ఆదేశించారు. ఆడమిల్లి లో రు. 20 లక్షల వ్యయం తో వంతెన కూలిపోయిన కారణం గా డైవర్షన్ పనులను మరో రెండు రోజుల్లో చేపట్టానున్నట్లు కలెక్టర్ వివరించారు.రోడ్ల పరిస్థితులను జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్కి కి తెలియజేసి నిధుల మంజూరు కు కృషి చేస్తానని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కామవరపుకోట మండల టిడిపి అధ్యక్షులు ఏలూరి హరిబాబు, జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, చింతలపూడి, లింగపాలెం మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# 108 వాహనంలో ప్రసవాలపై స్పందించి ఆగ్రహం వ్యక్తం చేసిన.

## సిపిఎం రాష్ట్ర అధ్యక్షులు రామారావు

ప్రజా భూమి ప్రతినిధి రంపచోడవరం

రంపచోడవరం ఏరియా హాస్పిటల్ కు రంపచోడవరం నియోజవర్గంలో ఉన్నటు వంటి పీహెచ్ఎల్ నుండి గర్భిణీ స్త్రీలకు ఇబ్బంది కలిగితే రంపచోడవరం ఏరియా హాస్పిటల్ కు రిఫర్ చేస్తారు అటువంటిది రంపచోడవరం ఏరియా హాస్పిటల్ లోనే ప్రసవం సుఖము కాదు అని రాజమండ్రి రెఫర్ చేసినప్పుడు మార్గమధ్యలో ఏరియా హాస్పిటల్ కి ఐదు కిలోమీటర్ల పరిధిలో సులభంగా 108లో ప్రసవం జరగడంఅధికారుల నిర్లక్ష్యణానికి నిలువెత్తు నిదర్శమని సిపిఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు ద్వారా తీవ్రంగా విమర్శించారు . అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ అధికారులు పని తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ ప్రాంతంలో ప్రభుత్వ వ్యవస్థ లేక నిద్ర వ్యవస్థలోనే ఉందా అని ప్రశ్నించారు. ఐటిడి అధికారులు పర్యవేక్షణ లోపమా గిరిజనుల ప్రాణాలపై ఇంత నిర్లక్ష్యమా అని ఆవేదన వ్యక్తం చేశారు.

రంపచోడవరం డివిజన్ పరిధిలోని 11 మండలాల నుంచి వచ్చేటువంటి కేసులను పర్యవేక్షించే ఏరియా హాస్పిటల్ లో ఇంత నిర్లక్ష్యమా అధికార యంత్రాంగం ఏం చేస్తుంది ప్రశ్నించారు దీనిపై స్పందించిన మహిళ నాయకురాలు మట్లవాని తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేశారు .ఈ విషయంపై ఐటిడి అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి గిరిజన మహిళలకు న్యాయం చేయాలని ఆమె తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య వృత్తిలో ఉండి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె సందర్భంగా డిమాండ్ చేశారు. 108 లో పసవాలు జరుగుతున్నాయి అంటే డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని వారు రిఫర్ చేసిన తర్వాత హాస్పటల్ కు కొద్దిపాటి ద్వారం లోనే ప్రసవం జరగడం సిగ్గుచేటని ఇటువంటి పరిణామాలు మరొక్కసారి పురాణావతం కాకుండా చూసుకోవాలని ఆమెఈ సందర్భంగా హితవు పలికారు.

ప్రజాభూమి


## జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఆదేశాల మేరకు పిఠాపురం రౌడీషీటర్లకు మాస్ వార్నింగ్ ఇస్తున్న సి ఐ.జి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ అందరికీ కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ %+%. బిందు మాధవ్ కాకినాడ సబ్ డివిజన్ %ూూ% మనీష్ దేవరాజ్ పాటిల్ ఆదేశాల మేరకు పిఠాపురం నియోజకవర్గ సర్కిల్ పరిధిలోని పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద పిఠాపురం సర్కిల్ సిఐ శ్రీనివాసు మరియు సర్కిల్ ఎస్సైలు, సిబ్బంది కలిసి హిస్టరీ షీటర్స్ అందరూ సత్ప్రవర్తనతో ఉండాలని, ఏ విధమైన గొడవలు మరియు కొట్లాట కేసులలో ఇన్వాల్వ్ అవ్వకూడదని ఒకవేళ ఎవరైనా ఏదైనా కేసులలో ఇన్వాల్వ్ అయితే వారి బెయిలు రద్దు చేయించి మరల వారిని జైలుకు పంపడం జరుగుతుందని చెప్పి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కౌన్సిలింగ్ కు సర్కిల్ పరిధిలో ఉన్న 45 మంది రౌడీ షీటర్స్, 25 మంది సస్పెక్ట్ షీటర్స్ హాజరు అయినారు

## అలరించిన సంగీతం గానం

### ఘంటసాల అవార్డు గ్రహీత శ్రీరాములు సత్కరిస్తున్న కొండేపూడి శంకర్రావు బృందం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో సూర్యరాయ గ్రంథాలయం ఆవరణలో గల పీటికాపుర కళావేదికపై నిర్వహించిన ఘన గాంధారం ఘంటసాల వెంకటేశ్వరరావు పాటల సంగీత గానం బహుమతులను ఆకట్టుకుంది. ఘంటసాల అవార్డు గ్రహీత మేడిశెట్టి శ్రీరాములు. విత్తనాల మురళీకృష్ణ గీతాలను అలరించి ప్రేక్షకులను కవ్వింపు చేసిరి అనంతరం శ్రీరాములు శ్రీ సూర్యరాయ విద్యా గ్రంథాలయం వివిధ సంస్థల ప్రతినిధులు సత్కరించారు శ్రీ సూర్యరాయ విద్యా గ్రంథాలయం అధ్యక్షులు కొండెపూడి శంకర్రావు అల్లవరపు నగేష్ ఆర్ఆర్బి హెచ్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కేశవరం గంటి శ్రీకృష్ణదేవరాయ పాలపర్తి వేణు కెవిఎస్ ప్రసాదు. రామచంద్రరావు పాల్గొన్నారు

## జగ్గంపేట వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ముమ్మిడివరపు సురేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ముమ్మిడివరం సురేష్ భార్య సత్యకుమారి ఇటీవల మరణించడంతోజగ్గంపేట శాసన సభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ సోమవారం ముమ్మిడివరపు సురేష్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. సత్య కుమారి చిత్రపటానికి నివాళు లర్పించారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పల రాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, సుంకవిల్లి రాజు, తోలేటి సూర్యనారాయణ, గద్దె మారుతి, పడాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## 15న జగ్గంపేట లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమములో పాల్గొనున్న పురపాలక శాఖ మంత్రి నారాయణ

### జగ్గంపేట యూత్, యూనిట్, క్లస్టర్, ఇన్చార్జిలు ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జగ్గంపేట టౌన్ బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, టిడిపి ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 వ తేదీ మంగళవారం జగ్గంపేట పట్టణంలో పురపాలక శాఖ మంత్రి పి నారాయణ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈనెల 15వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు జగ్గంపేట రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయానికి చేరుకుంటారని. అక్కడ నుండి జగ్గంపేటలో కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని జగ్గంపేట నాయకులందరూ విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజు, వేములకొండ జోగారావు, నండ్ల చిరంజీవి, పీల మహేష్, గెద్దాడ సత్యవేణి, డేగల సత్తిబాబు, వైభోగుల కొండబాబు యాదవ్, ఎండి కాజా, ముక్క పాలు బాబు, పలివెల యేసు రాజు, రిస్ రమణ, గొర్ల వీరబాబు, వాకారెడ్డి, ఆయిల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు

ప్రజా భూమి గండేపల్లి.



కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు విరుజిల్లుతున్నాయని, వైసీపీ నాయకులు ఎన్ని కుతంత్రాలు వేసినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం గండేపల్లి మండలం మురారి గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమానం ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగించడం జరుగుతుందన్నారు. జాస్తి వసంత్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా మురారి ప్రజలు ఎదురుచూస్తున్న గుబ్బలమ్మ గుడి నుండి హైస్కూల్ వెళ్లే రోడ్డుకు కోటి యాభై లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు డ్రైన్ నిర్మించి మురారి ప్రజలకు కళ్ళల్లోనూ హై స్కూల్ విద్యార్థుల లోను వెలుగులు నింపిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారని వసంత్ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్యదొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజు, మురారి సొసైటీ చైర్మన్ చావా తమ్మన్న చౌదరి, తాళ్లూరు సర్పంచ్ శిలామంతుల వీరబాబు, గద్దె అబ్బన్న, చింతమనేని చంటిబాబు, ఉండవల్లి బుల్లి, చంద్రాల పెద్ద వెంకన్న, ముమ్మన సుబ్బారావు,కుక్కల ఆనందబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రం అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి..

### యర్రవరం గ్రామం సుపరిపాలనలో తొలి అడుగులో ఎం ఎల్ ఏ వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు పేరిట స్తానిక టిడిపి శ్రేణుల కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి పై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సత్య ప్రభ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చేస్తున్న అభివృద్ధిని కూడా ప్రజలకు వివరిస్తూ , స్తానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, టిడిపి మండల అధ్యక్షులుసూతి భూరయ్య, మాజీ జడ్పీటిసి జ్యోతుల పెదబాబు,టిడిపి నాయకులు బసా ప్రసాద్, మైరాల కనకారావు, తోట వేంకటేశ్వర రావు,బొడిరెడ్డి గోపి, బద్ది రామారావు, బ్యాంక్ రాజు,పలివెల శ్రీనివాస్, ఇల్ల అప్పారావు, దనేకుల బద్రరావు, ఓనుం మంగ, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు దశాబ్దాలు కలుస్తున్న దళిత మహిళలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదార్ పాస్ బుక్ ఇవ్వడం లేదు.

### తూర్పు లక్ష్మీపురం గ్రామ దళితుల నిరసన ఏలేశ్వరం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన మహిళలు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



రెండు దశాబ్దాలుగా దళిత మహిళలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించండంటూ అంటూ సోమవారం ఏలేశ్వరం మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని తూర్పు లక్ష్మీపురం గ్రామ దళితులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావు మాట్లాడుతూ 2005 వ సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములకు ఇప్పటి వరకు పాస్ పుస్తకాలు ఇవ్వని కారణంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు లబ్ధిదారులకు అందడం లేదని అన్నారు. 56 మంది దళిత మహిళలను లబ్ధిదారులుగా చేసి అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 40 ఎకరాల సాగు భూమిని ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు పాస్ పుస్తకాలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలంటూ ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఎమ్మార్వో కార్యాలయం వద్ద దళితులతో నిరసన తెలియజేసి తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సగరపు సుబ్బయ్య, బత్తిన మేరీ, ధారా మేరీ, తురాల అప్పలరాజు, గారా సత్యవతి, రాయి పాప, గడ్డం మానెమ్మ, వంగలపూడి సరస్వతి, బత్తెన కృష్ణ, కొప్పుల ఆనందరాజు, ఏగుపాటి చిన్ని, మసరుపాం చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర జలాలు తోడి రైతులను ఆదుకోవాలి

ప్రజా భూమి జగ్గంపేట





పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగమైన తాళ్లూరు లిఫ్ట్ నీరు తోడకపోవడం వల్ల జగ్గంపేట గండేపల్లి మండలాల్లో 37 వేల ఎకరాల ఆయా కట్టు(ప్రాయోజిత ప్రాంతం) కు నీరు అందక మూడు సంవత్సరాల నుండి రైతుల ఆక్రందనలు, ఆకలి కేకలు తో రైతులు బోరున వినిపిస్తున్న సంగతి బహిరంగ రహస్యమే...


కనీసం రెండు కోట్ల రూపాయలతో మరమ్మత్తులు చేయించి రైతులనఆదుకోవాలని మూడు (పంట కాలాల) సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ రైతుల తరపున నిలబడి పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతులు చేయించాలని గత ప్రభుత్వము మరియు ప్రస్తుత ప్రభుత్వాలతో పోరాడుతూనే ఉంది. తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తులు మరియు పైపు లైన్ పునర్నిర్మాణం సాధన కోసం పోరాడే కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ "కాంగ్రెస్ పార్టీ పుష్కర డ్రైవ్" అని నామకరణం చేసిన సంగతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసినదే... ఈ కార్యక్రమంలో భాగంగా నేడు జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరోతి శివ గణేష్ కాంగ్రెస్ పార్టీ బృందంతో కలిసి చీఫ్ ఇంజనీర్ ధవలేశ్వరం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధవలేశ్వరం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగ్గంపేట తదితర కార్యాలయం సందర్శించి తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతులు మరియు పునర్నిర్మాణ నిధుల కేటాయింపు మరియు పనులు మొదలు పెట్టుట పట్ల ప్రభుత్వ వైఖరిని, ఆర్థిక మరియు పరిపాలన ఆమోదాలకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిని ఎంక్వైరీ చేశారు. ఈ సందర్భంగా డి ఈ కార్యాలయం జగ్గంపేట వద్ద మీడియా మిత్రులతో మరోతి శివ గణేష్ మాట్లాడుతూ 2024 ఎలక్షన్ కాలంలో ప్రస్తుత శాసనసభ్యుడు తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ పట్ల పలికిన ప్రగల్భాలను ప్రజలు నమ్మి ఓట్లేసి గెలిపించి భంగపడ్డారు అన్నారు. అదేవిధంగా జగ్గంపేట శాసనసభ్యుడు ప్రయత్నం పూర్తిస్థాయిలో చేశాను ఇదిగో నీరు వస్తుంది అదిగో నీరు వస్తుంది అని ప్రజలను మభ్యపెట్టు మాటలను నమ్మి ప్రజలు గత సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా వరి నాట్లు వేసుకుని వర్షాలు పడక ఎండలు ఎక్కువ అవ్వడం వల్ల ఆకాశం వైపు చూస్తున్నారని రైతులు పట్ల శివ గణేష్ సానుభూతిని వ్యక్తం చేశారు జగ్గంపేట నియోజకవర్గం లోని తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ బాధిత రైతులందరికీ చివరి ఎకరం వరకు సాగునీరు అందే వరకు కాంగ్రెస్ పార్టీగా పోరాడుతూనే ఉంటామని, ప్రజల తరపున పోరాడుతామని, ప్రజలతోనే ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సభ్యులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క సత్యనారాయణ తోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు'

### వివేకానంద సేవాసమితి, రాజేశ్వరి రామకృష్ణ లైన్స్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో

## కొత్త ఎర్రవరంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

### 200 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు 20 మంది కి ఆపరేషన్ నిమిత్తం ఆసుపత్రికి తరలింపు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం మండలం కొత్త ఎర్రవరం గ్రామ సచివాలయంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాజేశ్వరి రామకృష్ణన్ లయిన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని టిడిపి సీనియర్ నాయకులు బస్సా ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సా ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ వివేకానంద సేవా సమితి సభ్యులు ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని, శరీర అవయవాలలో అన్నింటికంటే కన్ను సున్నితమైన దానిని భద్రంగా చూసుకోవాలని,ప్రతి ఒక్కరూ ఈ నేత్ర ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వివేకానంద సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ 200 మందికి ఉచిత కంటి వైద్యం పరీక్షలు నిర్వహించడం జరిగిందని,20 మందిని ఆపరేషన్ నిమిత్తం ఆస్పత్రికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మైరాల కనకారావు,తోట వెంకటేశులు,జనసేన నాయకులు ఆకుల నాని,గ్రామ ఇన్చార్జ్ సారా శ్రీను,వివేకానంద సేవా సమితి సెక్రటరీ కదలి సత్యనారాయణ,జాయింట్ సెక్రెటరీ కుమారి,ట్రెజరర్ అడపా శివప్రసాద్, మహిళా అధ్యక్షురాలు అడగపు అమ్మాజీ, సుబ్రహ్మణ్యం,పంచాయతీ సెక్రెటరీ వర్మ,తదితర నేత్ర వైద్య సిబ్బంది,గ్రామ నాయకులు,వివేకానంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయవాదులు భారీ ర్యాలీ

### మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకోండి...

### డబ్బు సమయం ఆదా చేసుకోండి నినాదాలు చేసిన న్యాయవాదులు...

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు





స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు కోర్టు నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు న్యాయవాదులు భారీ ర్యాలీ నిర్వహించారు మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరీక్షించుకోండి సమయాన్ని డబ్బు ఆదా చేసుకోండి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ లంక గోపీనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జులై 10 నుండి 16 వరకు మధ్యవర్తత్వం మీడియేషన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు పెండింగ్ కేసులు జడ్జిమెంట్ రాకపోయేసరికి క్రిమి నల్ కేసు సివిల్ కేసులును మధ్యవర్తత్వం ద్వారా కేసులు రాజీ పడవచ్చు అని దాని వల్ల డబ్బు మరియు మీ యొక్క వాల్యుబుల్ సమయం వృధా కాకుండా సద్విని చేసుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోప్యానల్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు అడ్వకేట్స్ పార లీగల్ల్ వాలంటీర్స్ కోర్ట్ స్టాప్ పాల్గొన్నారు

## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన జగ్గంపేట నూతన ఫైర్ ఆఫీసర్ చెల్లె అనిల్ కుమార్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట అగ్నిమాపక అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చెల్లె అనిల్ కుమార్ సోమవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ కోనసీమ జిల్లా రాజోలు నుండి సాధారణ బదిలీలల్లో భాగంగా జగ్గంపేటకు రావడం జరిగిందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వక కలవడం జరిగిందని ఈ ప్రాంతంలో ఏ అగ్ని ప్రమాదం జరిగిన సకాలంలో స్పందించి ఆస్తి నష్టం ప్రాణనష్టం జరగకుండా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!

### - సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం గుంతకల్లు పట్టణంలోని 2, 19 వ వార్డుల పరిధిలోని పలు కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈసందర్భంగా ఆయా వార్డుల్లోని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలనపై ప్రజల నుంచి వారి అభిప్రాయాలు స్వీకరించారు. అక్కడి ప్రజలను స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఇప్పటికే నిరుద్యోగుల కోసం డీఎస్సీ విడుదల చేశామని, అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం, తల్లికి వందనం పథకం ద్వారా బడికి వెళ్లే ప్రతి విద్యార్థి తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు జమ చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సీఎం చంద్రబాబు ప్రారంభించబోతున్నారని, అతి త్వరలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా అందజేస్తామని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు మూడు విడతల్లో రూ.20 వేలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్లు పట్టణ టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు ఆనంద్, గుంతకల్లు పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పేట వెంకటరమణ స్వామి, సూగూరు ఆంజనేయస్వామి దేవాలయ నూతన ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తు చేసుకోవాలని దేవాదాయ శాఖ అధికారి బి. నరసింహారాజు తెలిపారు. అందుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైనట్లు కార్యనిర్వహణాధికారి ఎం.హెచ్. నరసింహమూర్తి తెలిపారు. ధర్మకర్తల మండలి నియామకానికి కార్యాలయంలో దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని, అసక్తిగలవారు 20రోజుల లోపు దరఖాస్తులను భర్తీచేసి శ్రీ సత్యసాయి జిల్లా దేవదాయశాఖ అధికారి కార్యాలయానికి చేరేలా చూడాలని సూచించారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

### ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు.

పజాభూమి, పుట్లూరు.



కడవకల్లు గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కొరుతూ సోమవారం కాలనీ వాసులతో కలిసి సిపిఐ పార్టీ అనుబంధ సంఘం అయిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆద్వర్యంలో పంచాయితీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం లోని పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలో గత కొద్ది నెలలుగా హైస్కూల్ ఏరియా కాలనీకి త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉండటంతో కాలనీ వాసులతో కలిసి సచివాలయ అధికారులకు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు అధ్యక్ష కార్యదర్శులు సత్తార్ గోపాల్ యాదవ్ ఎన్.గోపాలకృష్ణ లు త్రాగునీటి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూడా ఇలాంటి సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులకు విన్నవించినా కూడా కాలనీవాసులనుఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదు ఇప్పటికైనా స్పందించాలని అధికారులను సీపీఐ పార్టీ అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంగా కోరారు వెంటనే త్రాగునీటి సమస్య పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈసందర్భంగా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కడవకల్లు గ్రామ ప్రజలు పెద్దిరెడ్డి , మారుతి , కాలనీ వాసులు ఎర్రి స్వామి ,రంగమ్మ ,ఆలివేళమ్మ, లక్ష్మి దేవి , తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి టైల్స్, గ్రానైట్ వితరణ.

ప్రజా భూమి, లేపాక్షి :



మండల పరిధిలోని కంచి సముద్రం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ గర్భాలయానికి అవసరమైన టైల్స్, గ్రానైట్లు వాల్మీకి జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులు కేటి నరేంద్ర ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు. గర్భాలయానికి దాదాపు 50 లక్షల రూపాయలు విలువచేసే గ్రానైట్, టైల్స్ ను అందించడం పట్ల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గురు స్వామి నాగరాజు, దత్తు రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

### -వార్డు పర్యటనలో శానిటరీ ఇన్స్ పెక్టర్ పై చైర్మన్ ఆగ్రహం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సి పల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. వార్డు పర్యటనలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు ఆబాద్ పేటలో పర్యటించారు. పర్యటనలో భాగంగా వార్డులో అపరిశుభ్రంగా ఉండడంతో శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్ పై చైర్మన్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇదేనా విధులు నిర్వహించడం, సక్రమంగా విధులు నిర్వహిస్తే ఇక్కడ ఉండాలని లేనిపక్షంలో సెలవులో వెళ్లాలంటూ మండి పడ్డారు. అనంతరం కౌన్సిలర్ ఇర్షాద్ తో కలిసి వార్డులో పర్యటిస్తూ, ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, కాలువలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, నీటి సమస్యల గురించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వార్డు కౌన్సిలర్లు తెలిపిన మేరకు వార్డు ప్రజల ఇబ్బందులను పరిశీలించి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చైర్మన్ రమేష్ కుమార్ ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. హిందూపురం పట్టణాన్ని రాష్ట్రంలోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా ప్రజల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ఇందుకు పట్టణ ప్రజలందరూ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు హనుమంతు, మోదా శివ, ప్యారు సాబ్, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీలో అనంత నియోజకవర్గాన్ని నెం.1గా నిలుపుతా

### 26వ డివిజన్ హమాలీ కాలనీలో చేపట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు"లో ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



రానున్న నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ లో అనంతపురం నగరాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం 26వ డివిజన్ హమాలీ కాలనీలో ఆయన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అలాగే, ప్రజల సమస్యలను కూడా తెలుసుకున్నారు. హమాలీ కాలనీలో గత పదేళ్ల నుంచి రోడ్డు వేయలేదని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. 2014 నుంచి 2019 మధ్యకాలంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారని, అప్పటి నుంచి ఈ కాలనీ వైపు ఎవరూ చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ.. కచ్చితంగా రోడ్డు సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో నగరంలో చిన్న డ్రైనేజీ కానీ, రోడ్డు వేసిన పాపాన పోలేదని విమర్శించారు. నగరాన్ని పూర్తిగా అధ్వానంగా మార్చేశారన్నారు. ఏడాది కాలంలో 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. జగన్ రెడ్డి ఐదేళ్లలో వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది కాలంలోనే దీనిని గాడిలో పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ నాయకులు తమ్మినేని వేణుగోపాల్, కేశవ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దీన్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, యాదవ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు నారాయణ స్వామి యాదవ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సిపిఐ నిరంతర పోరాటం

### సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

ప్రజాభూమి, లేపాక్షి




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉందని జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఇందిరమ్మ కాలనీలో మండల సిపిఐ కార్యదర్శి శివప్ప ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వేమయ్య యాదవ్ మాట్లాడుతూ, సిపిఐ పోరాటంతోనే ఇళ్లు లేని నిరుపేదలకు కాలనీలను నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్త ఉద్యమాలకు కూడా సిపిఐ పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతోందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరచిందన్నారు. ఏడాది కాలం పూర్తయినా ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమన్నారు. రాయలసీమ ప్రజలు తాగునీటికి,సాగునీటికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా రాయలసీమకు రావాల్సిన వాటా నీళ్లు వస్తే సస్యశ్యామలమవుతుందని ఆయన పేర్కొన్నారు. సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఒక త్రాటిపై నిలిచి సమస్యల సాధనకు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేపాక్షి మండలంలో నీలం రాజశేఖర్ రెడ్డి నగర్, ఐదు కల్లు సదాశివ నగర్లు సిపిఐ పోరాటంతోనే సాధించామని పేర్కొన్నారు. భూస్వాములకబంధహస్తాల్లోని ప్రభుత్వ భూములపై సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, హిందూపురం పట్టణ అధ్యక్షులు వినోద్ కుమార్, సోమందేపల్లి మండల కార్యదర్శి రాజగోపాల్, నాయకులు నరసింహారెడ్డి, మారయ్య, మంజునాథ్, గుల్జార్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పల హారిక పై దాడి హేయమైన చర్య

### - గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్, వైసిపి బీసీ మహిళ నాయకురాలు ఉప్పల హారిక పై టిడిపి నాయకుల దాడి హేయమైన చర్య అని గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై, నైరుతి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అటవీక పాలన కొనసాగుతుందని ఈ సంఘటనే నిదర్శనం అన్నారు. టిడిపి, జనసేన నాయకులు కర్రలు, రాళ్లతో కారు పగలగొట్టారని.. తన దారిలో తాను వెళుతుంటే బీసీ మహిళని చూడకుండా చెప్పలేని పదజాలంతో దూషించారన్నారు. టిడిపి పార్టీ బీసీలదని గొప్పగా చెప్పుకునే చంద్రబాబుకు ఒక జిల్లా ప్రథమ పౌరురాలు అయిన బీసీ మహిళ మీద దాడి చేయడం కనబడలేదని ఆమె ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ప్రజలను తప్పుదో పట్టించడానికి ఇలాంటి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైసిపి పార్టీ నాయకులు, మహిళలపై రోజురోజుకు దాడులు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎన్ డి ఏ ప్రభుత్వము యొక్క మోసాలు ప్రతి ఇంట తెలియజేయండి

### వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేంపల్లి సతీష్ రెడ్డి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి





ఎన్డీఏ ప్రభుత్వము యొక్క మోసాలను ధర్మవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో ప్రతి ఇంటికి తెలియజేయాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేంపల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మారుతి రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ,మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు ఉశశ్రీ చరణ్ హిందూపూర్ పార్లమెంట్ అబ్జర్వర్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వేంపల్లి సతీష్ రెడ్డి మాట్లాడుతూ,143 హామీలు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని తెలిపారు. వంచనకు మారుపేరు చంద్రబాబు అని తెలిపారు. ప్రజల్ని మోసపూరిత హామీలతో నమ్మించడం, వంచి%శీ%చడం చంద్రబాబు నైజం అని వారు స్పష్టం చేశారు. అనంతరం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ ను వారు విడుదల చేశారు. ఎన్డీఏ ప్రభుత్వ మోసాలను ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని,ఎన్నో ఇబ్బందులకు ప్రభుత్వం గురిచేసిందని వారు మండిపడ్డారు. ప్రతి రైతుకు 20వేల రూపాయలు అందిస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేకపోవడం దారుణము కాదా అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పంటలకు మద్దతు ధర కూడా ఇవ్వకుండా పతనవస్థకు దిగజారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సిలిండర్లు ఉచితమని చెప్పి ఒక సిలిండర్ కి స్వస్తి పలకడం సమంజసమా అని వారు ప్రశ్నించారు. ఎన్డీఏ ప్రభుత్వం వాలంటీర్లను తొలగించిందని అవుట్సోర్సింగ్ ఉద్యోగాలను కూడా రద్దు చేసిందని వారు మండిపడ్డారు. చంద్రబాబు వంచన గ్రహించే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత కనపడుతోందని వారు తెలిపారు. ఇటీవల గోరంట్లలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కార్యక్రమానికి వచ్చిన జన సంద్రాన్ని చూసి చంద్రబాబు షాక్ తిన్నారని తెలిపారు. త్వరలో వచ్చేది వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని, తిరిగి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని చేసి తీరుతామని వారు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డికి ఒక కన్ను ప్రజలు అయితే మరొక కన్ను కార్యకర్తలేనని వారు స్పష్టం చేశారు. చంద్రబాబు మోసాలను,ఎన్డీఏ మోసాలను వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు సమన్వయంగా ఐక్యమత్యంతో ప్రతి ఇంటికి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో జయభేరి మోగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల సీనియర్, జూనియర్ నాయకులు, కార్యకర్తలు,వివిధ పదాధికారులు, అభిమానులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ప్రాథమిక పాఠశాలలో హిందీ పండిట్ ను నియమించాలి

### -పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు బాబావలి


ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట చెక్ పోస్ట్ ప్రాథమిక పాఠశాలకు హిందీ పండిట్ ను నియమించాలని పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఫిర్యాదుల పరిష్కార వేదిక లో విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూపురం మండలం తూముకుంట చెక్ పోస్ట్ లో పొట్టకూటి కోసం వలస వచ్చిన బీహార్, యూ పి, ఎంపీ రాష్ట్రాలకు చెందిన కార్మికుల పిల్లలు చాలామంది ఉన్నారన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో దాదాపు 50 మంది దాకా వలస కార్మికుల పిల్లలు ఉన్నారని, ఇక పారిశ్రామిక వాడలో చెక్ పోస్ట్ పాఠశాలకే పోకుండా రోడ్ల వెంబడి ఉండేవారు దాదాపు 100 మందికి పైగా ఉంటారని తెలిపారు. వీరికి ఇక్కడ హిందీలో చదువు చెప్పటం లేదని, తెలుగులో చెబితే మాకు అర్థం కావడం లేదని స్కూలుకు పంపకుండా తల్లిదండ్రులు వారి జీవితాలను అంధకారంలోకి నెట్టబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, వార్తాపత్రికల్లో ప్రత్యేక కథనాలు ప్రచురితమైనా సంబంధిత అధికారుల్లో చలనం లేకపోయిందన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల కావస్తున్నా ఇప్పటికీ టీచర్ ను నియమించలేదని పేర్కొన్నారు. ఇక్కడ తప్పనిసరిగా హిందీ టీచర్ నియమించాలని వలస కార్మికుల పిల్లల తల్లిదండ్రులు,విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈ పాఠశాలకు రక్షణ గోడ లేకపోవడం చాలా బాధాకరమని, .ఈ పాఠశాలలో సుమారు వందమందికి పైగా విద్యార్థులు ఉన్నారని, గదులు మాత్రం రెండే ఉన్నాయని, పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు విద్యార్థులు ఉన్నారన్నారు. పాఠశాల ప్రహరీ గోడ లేకపోవడం వలన ఇక్కడ ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు కూడా జరుగుతున్నాయని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ విద్యార్థులకు చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర, పట్టణ నాయకులు అనుదీప్, మహేష్, నాజీర్, లిఖిత్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# గురివిరెడ్డిని పరామర్శించిన మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ రెడ్డి నగర్ లో ఉన్న విశ్రాంతి ఉపాధ్యాయుడు గురివిరెడ్డి మరియు. వాస్తు శాస్త్రం పండితుడు. రెండు మోకాలు ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని. పరామర్శించిన మాజీ ప్రభుత్వా సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి ఆయన సతీమణి సురేఖమ్మ ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాలతో చెలగాట తగదు

## ఎస్ టి యు రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ సుబ్రమణ్యం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఉద్యోగ, ఉపాధ్యాయ జీవితాలతో చెలగాటం తగదని సిపి యస్, జిపియస్ విధానాల పై క్లారిటీ ఇవ్వాలని ఎస్ టి యు రాష్ట్ర సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ ఉద్యోగులు ఎన్నో పోరాటాల ద్వారా పదవీవిరమణ అనంతరం అందజేసే పెన్షన్, గ్రాడ్యుటీ, కమ్యుటేషన్ వంటి ప్రయోజనాలను సాధించుకున్నారు .కానీ నేటి పాలక ప్రభుత్వాలు వాటన్నింటినీ కాదని వర్తమాన ఉద్యోగుల సంక్షేమాన్ని మార్కెట్ ప్రయోజనాలతో కలిగిన పెన్షన్స్ స్కీంతో ముడి పెట్టడం కడు విషాదం. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం వస్తూనే సిపిఎస్ ,జిపిఎస్ కంటే మెరుగైన పింఛన్ విధానాన్ని ఆలోచన చేస్తామని చెప్పినటువంటి పాలకులు సంవత్సర కాలం పూర్తయిన ఇప్పటికీ సిపిఎస్ విధానం పైన అతి ,గతి లేదు. అదే విధంగా సిపిఎస్ ఉద్యోగస్తులకు చెల్లించవలసిన డిఏ బకాయిలు మరుగున పడిపోవడం తీవ్ర అన్యాయం. ఇప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్కడిఏ కూడా ఇవ్వకపోవడం ఐ ఆర్ , పిఆర్సీ పై నిర్ణయం తీసుకోపోకపోవడం పదవీ విరమణ పొందినటువంటి ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ సౌలభ్యాలు జ్యాపం చేయటం వారి దాచుకున్నటువంటి సొమ్మును ఇవ్వకపోవడం చాలా దారుణం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సిపి యస్,జిపిఎస్ లాంటి మహమ్మారి పింఛన్ పథకాలను అమలు రద్దుచేసి ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రభుత్వం పరమావధిగా భావించి పాత పింఛన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# సుపరిపాలన అందించడమే కూటమి లక్ష్యం

## టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం భాగంగా పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) సింహాద్రిపురం మండల కేంద్రంలోని బీడీ కాలనిలోఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం వివరించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం పథకం,తల్లికి వందనం అమ లు,నిరుద్యోగులకు మెగా డీఎస్సీ, పరిశ్రమలు నెల కొల్పడం, అంటే అనేక కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు తాగునీరు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, రేషన్ కార్డ్, విద్యుత్ సమస్య, ప్రభుత్వ ఇల్లు, వైద్య ఆరోగ్య, సేవల, సమస్యల గురించి సంబంధిత అధికారు లతో మాట్లాడి త్వరగ పరిష్కరించాలని సూచించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుం టూ వస్తుందన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి అన్ని ప్రణాళి కలు సిద్ధమవుతున్నాయన్నారు. తొందరలో నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇచ్చిన హామీల నెరవేరు స్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల టీడీపీ అధ్యక్షుడు, తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి , వెంపల్లె మండల పరిశీ లకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి , పుప్పాల శ్రీధర్ రెడ్డి , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

## తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిది అని తుంగభ ద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి, వేంపల్లి మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి లు అన్నారు. సోమవారం పులివెం దుల తెలుగుదేశం కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధా రంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులును కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.ఈ నేపథ్యంలో పులివెందుల నియోజకవర్గానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు 32,73,335 /- రూపాయిల చెక్కులను మారెడ్డి జోగిరెడ్డి ,రఘునాథరెడ్డి ల చేతుల మీదుగా అందజేశారు.చెక్కులు అందుకు న్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన బిటెక్ రవికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గిరిజన కార్పొరేషన్ డ్కెరెక్టర్ రవికుమార్ పుట్టినరోజు వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డ్కెరెక్టర్ మేదర రవికుమార్ పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. సోమవారం రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డ్కెరెక్టర్ మేదర రవికుమార్ పుట్టిన రోజు సందర్భంగా గండి రోడ్డు నందు గల ఆయన స్వగృహంలో అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయనకు పలువురు నాయకులు, అభిమానులు కేక్ తినిపించి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి కోసం పాటు పడాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతొ సంతోషం గా ఉండాలని అభిమానులు ఆకాంక్షించారు. ఆ అంతరం డాక్టర్ సాయి మాట్లాడుతూ మేదర రవికుమార్ లాంటి నాయకులు సామాజిక న్యాయం కోసం, పేద ప్రజల అభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేస్తున్నారని కొనియాడారు. అనంతరం గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డ్కెరెక్టర్ మేదర రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనుల సమస్యలను తెలుసుకుని వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో సోమశేఖర్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, చంద్రశేఖర్, సుబ్బరాయుడు, యుగంధర్, చంద్ర, నాగ మల్లికార్జున, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# దాదాపు వంద కోట్ల రూపాయల భూముల హస్తగతం

**అధికారుల్ని భయపెట్టి, మభ్యపెట్టి రికార్డులను తారుమారు చేశారు.**

**చెరువు పంట కాలువల ఆక్రమణ తొలగించు.**

**నీటి సంఘం చైర్మెన్ కు సవాల్ చేసిన చాపాటి నారాయణరెడ్డి**

ప్రజాభూమి పోరుమామిళ్ల :



తనకున్న దన, కండ, రాజకీయ బలానికి, అమాయలకు అడ్డవ్వరొస్తారు వచ్చినా తట్టుకోగలరా అనే ధైర్యంతో తెలుగుదేశం పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్కడ పాగా వేసి భూదోపిడికి శ్రీకారంచుట్టి అధికారు లను నయానో, భయానో మభ్య పెట్టి, తనదారిలోకి తెచ్చుకొని రాత్రికి రాత్రికి రికార్డులు తారుమారు చేసి రిజిస్ట్రేషన్లు చేసి భూ ఆక్రమణలు, కబ్జాలకు తెరలేపి వారి సొంతం చేసుకోవడం చెరుకూరి వారి భూమాయఅని వైస్సార్సీపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీ నారాయణరెడ్డి ఆగ్రహంవ్యక్తం చేశారు. ఆయన తన స్విమ్మింగ్ పూల్ ఆవరణలో మీడియా సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయనమాట్లాడు తూ కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన చెరుకూరి వాళ్ళు ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్కడ ఆక్రమణలకు శ్రీకారం చుట్టి భూ రికార్డులు తారుమారు చేసి ఇప్పటివరకు చెరుకూరి వారి భూదోపిడీ మాయలో దాదాపు100కోట్లు విలువచేసే భూములు ఉన్నాయన్నారు. కడపజిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతి లోని కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన రంగసముద్రం చెరువు ఆయకట్టు చైర్మెన్ గా ఉన్న చెరుకూరి వీర చెంద్రాయుడు భూ ఆక్రమణలు లేకుండా తొ ల గిం చా ల ని , లేకుంటే నిరాహార దీక్షచేస్తామని పత్రికా ప్రకట ద్వారా తెలియజేశారన్నారు. మొదట నీ చెరుకూరి వారి100కోట్ల భూ ఆక్రమణ, దోపిడీని భయటకు తీసి ఆతర్వాత మిగిలిన వారిని తీసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. కోట్ల రూపాయల క్లాస్ 1 కంట్రాక్టర్ అయిన నీ అంతులేని భూ దోపిడీ అందరికీ తెలియదా అన్నారు. రంగసముద్రం గ్రామ రెవెన్యూపొలం లో సర్వే నెంబర్ 75 లో 3.22 ఎకరాలు దాదాపు 5 కోట్లు రూపాయలు విలువ చేసే 2017 అసైన్మెంట్ లో డికేటి పట్టాలు పొందినట్లు అడంగల్, 1బి లు చెబుతున్నాయన్నారు. నీవు ఎలా అర్హుడవు అవుతావు అని ప్రశ్నించారు. సర్వేనెంబర్ 419లో 0.74 సెంట్లు అనువంశికం కింద ఆన్ లైన్ లో ఎక్కించారు. అలాగే 432 లో 0.94 సెంట్లు అను వంశికం కింద ఆన్ లైన్లోఎక్కించారు. ఇది చుక్కల భూమి కాదా? నీకు ఎలా అనువంశికం అవుతుంది?. మీ అన్న అయినా చెరుకూరి చెన్న కృష్ణయ్య తండ్రి చెన్న కేశవులు సర్వే నెంబర్ 62,63 లలో దాదాపుగా 80 కోట్ల రూపాయలు విలువచేసే భూములను తారుమారు చేసి రికార్డులలో డికేటి భూములను మాజీ సైనిక ఉద్యోగి చాటకొండు నాగరాజు తండ్రి సూరయ్య అను వ్యక్తి పేరున 2019 లో ఆన్ లైన్ లో మార్పించి ఎన్ఒసికి, తాహశీల్దార్లతో కుమ్మక్కై లక్షల రూపాయలు ఇచ్చి 2019 లో ఆన్ లైన్ లోకి ఎక్కించిన వెంటనే 10 సంవత్సరాల సీనియా రిటీని పెట్టి ఎన్ఒసి కాపీలు ఆర్డీఓని బురిడి కొట్టించలేదా? జిల్లా మేజిస్ట్రేట్ అయిన జిల్లా కలక్టర్ కి మీ భూమి రికార్డులలో వివరాల్లోకి పొతే 2012 నుంచిఆన్ లైన్ లో డికెటి గా చెరుకూరి చెన్న కృష్ణయ్య పేరుమీద ఉన్న భూమిని మాజీ సైనిక ఉద్యోగి నాగరాజుతండ్రి సూరయ్య పేరుమీదకు రిజిస్ట్రేషన్ చేసినా దానిలో నీ పాత్రలేదా అలాగే సుందరయ్య కాలనీకి దక్షిణ భాగాన ఉన్న సర్వేనెంబర్ 136-5 లో మాజీ సైనిక ఉద్యోగి సి. నాగరాజు తండ్రి సూరయ్య పేరుతో 5-00 ఎకరాలు ఆర్మీ కోటాలో భూములు పొందియున్నారు. ఈభూమి మీద చెరుకూరి చెంద్రాయుడు 'పేరుతో మామిడి చెట్టు, 15%ఇ%30 అడుగుల పొడవున వేసియున్నారు. ఈ భూమి విలువ దాదాపు10 కోట్లరూపాయలు పలుకుతుంది. ఇలాపొతే ఇంకా ఎన్నో భూ బాగోతాలు ఉన్నాయన్నారు. ఈ చాటకొండు నాగరాజుతండ్రి సూరయ్య సర్వేనెంబర్ 62లో0.80 సెంట్లు, సర్వేనెంబర్ 63 లో 3.50 ఎకరాలు అలాగే 136-5లో5-00సి. నాగరాజు తండ్రి సూరయ్య పేరు మీద దొంగ రికార్డులు పుట్టించి ఇటువంటి పేర్లను నమోదు చేశారు. కడప జిల్లా కలెక్టర్ ఇటువంటి వారి పై సమగ్ర విచారణ జరిపి వీరిపై తగుచర్యలు తీసుకుని, పొలిసు కేసులు పెట్టి వాస్తవాలు బయటకు తీసి వీరి పేర్ల మీద ఆన్ లైన్ నందు ఉన్న భూములను రద్దు చేసి వాటిని ప్రజా ప్రయోజనాలు కలిగే వాటికి అప్పగించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలపై 22మంగళవారం చలో బద్వేల్

**పంచాయతీ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కనీస వేతనం 18 వేలు ఇవ్వాలి ఏఐటీయూసీ**

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పంచాయతీని శుభ్ర పరచడంలో పెద్ద కొడుకుల ముందుండి పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో అధికారులు విఫలమయ్యారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ అన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు పాత పద్ధతి ద్వారా టెండర్ల ద్వారా కొనసాగించి నెల నెల వేతనాలు ఇవ్వాలని పంచాయతీ కార్మికుల మండల సమావేశం నాగేష్ అధ్యక్షతన జరిగినది అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరుకు నిరసనగా బద్వేల్ లో ఈ నెల 22న సిపిఐ 25వ జిల్లా మహాసభల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీర్పు ప్రజలకు తెలియజేసి, కార్మిక వ్యతిరేక విధానాలను నాశనం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన సమర శంఖారావం పూరించే విధంగా బద్వేల్ మహాసభలు జరగబోతున్నాయి ఈ సభల్లో కార్మికుల నిర్దేశించి పోరుమామిళ్ళ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు గత 30 సంవత్సరాల పైబడి కార్మికులుగా ఆన్ లైన్ టెండర్ల ద్వారా కార్మి కులను పంచాయతీలో నియా మకం చేసుకుని కొనసాగిసు న్నారన్నారు. పెండింగ్లో వేతనాలు అందించక కూర గాయలు నిత్యవసర వస్తువులు చివరకు పాల ప్యాకెట్ ఇచ్చేవారు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. కార్మికులకు ప్రతినెల వేతనం అందించాలని, పిఎఫ్ ఎస్ఐ సౌకర్యం కల్పించి, సీనియార్టీ ప్రకారం నాలుగో తరగతి ఉద్యోగులుగా తీసుకోవాలని, వయసు రీత్యా రిటైర్డ్ బెనిఫిట్స్ కింద రెండు లక్షలు ప్రతి కార్మిక అందించాలని, సమావేశం నిర్వహించుకుని అనంతరం పంచాయతీ కార్యదర్శి ఓబులేష్ కి వినతిపత్రం అందించి మా సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారతో చర్చించి మా శ్రమ తగ్గిన వేతనం ఇవ్వాలని వాడుకోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీమండలఅధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య కేశవ, పంచాయతీ కార్మికులు నాగేష్, బాలయ్య, నాగరాజు, ప్రసాదు, శ్రీరాములు, ఓబులమ్మ, నరేంద్ర, ఆంతోని, చిన్నయ్య, చిన్నక్క, మధు, దానం తదితర కార్మికులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వపాఠశాల అభివృద్ధికి ముట్టె చెన్నయ్య, చంద్రశేఖర్ ల సహకారం అభినందనీయమని ఎంఇవోలు పి.ఎం. ప్రేమసాగర్, ఎస్.మస్తాన్ వలి పేర్కొన్నారు.సోమవారం గంగాయపల్లెలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సి. వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి హాజరైన ఎంఇవోలు మాట్లాడుతూ, మండలంలోనే కాక జిల్లాలోనే మారుమూల గ్రామమైన గంగాయపల్లె ప్రజలు, పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రహరీగోడ, మొక్కలపెంపకం, ఆటవస్తువుల ఏర్పాటు, టాయిలెట్స్ నిర్మాణం, నోట్ బుక్ ల పంపిణీ, పెయింటింగ్, వాల్ రైటింగ్స్, టిఎల్ ఎం తదితర సౌకర్యాల కోసం రెండు లక్షలకు పైగా విరాళంగా అందజేసిన చెన్నయ్య,చంద్రశేఖర్ ల దాతృత్వం అందరికీ స్ఫూర్తిదాయక మన్నారు.ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల యందు ప్రభుత్వం చేపడుతున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్ లు, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్నభోజనం, బ్యాగులు, బూట్లు, ఆటవస్తువులు, లైబ్రరీ పుస్తకాలు తదితర సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నాగరాణి, వెంకటేశ్వరరెడ్డి సేవలు అభినందనీయమన్నారు. తదనంతరం వారిరువురికీ గ్రామస్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.అదే విధంగా పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో మండలంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థినులు నాగేశ్వరి, తనూజ, ప్రవల్లికలకు ముట్టె చెన్నయ్య సోదరులు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు జె.మెర్సీమాలిని, ఎస్ఎంసీ ఛైర్మన్ రవి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు శేఖర్ బాబు,సత్యనారాయణ, బాలరాజునాయక్, వసంతకుమారి, శ్రీనివాసులు, రామ క్రిష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్, ఎస్ఎంసీలు, గ్రామస్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలి - యూరియా కొరత లేకుండా చూడాలి

**- విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే కార్యక్రమం విరమించుకోవాలి**

**- ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి**

ప్రజాభూమి, వేముల



కేంద్రం లోని మోడీ ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలు అమాంతంగా పెంచడం అన్యాయమని, రాష్ట్రంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే కార్యక్రమం రాష్ట్రం విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు వర్షాలు పడక గిట్టుబాటు ధర లభించక, అన్నదాత సుఖీభవ పథకం అమలు కాక రైతులు లబో దిబో అంటుంటే గోరు చుట్టు మీద రోకటి పోటులా మోడీ ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలు అమాంతంగా భారీగా పెంచిందన్నారు. 50 కేజీల పొటాష్ బస్తా మీద రూ 265 పెరిగింది. 10-26-26 బస్తా మీద రూ. 330 పెరిగింది. 12-32-16 బస్తా మీద రూ. 250 పెరిగింది. ఇలాగా అన్ని రకాల ఎరువుల ధరలు పెరిగాయి. మరొక వైపు యూరియా కొరత తీవ్రంగా ఉందన్నారు. పెంచిన రసాయన ఎరువుల ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని, యూరియా కొరత లేకుండా చూడాలని అన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల విషయంలో చంద్ర బాబు ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలు పాటించడం, రెండు నాల్కల ధోరణి ప్రదర్శించడం శోచనీయమన్నారు. ప్రతి పక్షం లో ఉన్నప్పుడు అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్ల ను జగన్ ప్రభుత్వం బిగిస్తే అడ్డు కోండి. ఒక వేళ బలవంతంగా బిగిస్తే పగుల గొట్టండి అని టిడిపి, జనసేన నాయకులు ప్రజలకు చెప్పారని, అధికారంలోకి వచ్చాక చంద్ర బాబు ప్రభుత్వమే స్మార్ట్ మీటర్లు బిగించడం గర్హనీయమన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే విద్యుత్ చార్జీలు 10 నుంచి 15 శాతం పెరుగుతాయి. మొబైల్ ఫోన్లకు ముందుగా చెల్లించినట్లే స్మార్ట్ మీటర్ల కు కూడా ముందుగానే విద్యుత్ బిల్లులు చెల్లించాలని తెలిపారు. ఇప్పటికైనా స్మార్ట్ మీటర్లు బిగించే కార్యక్రమాన్ని విరమించుకోవాలని తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత - జెఈ శివ దినేష్ కుమార్

ప్రజాభూమి, వేంపల్లె

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా మంగళవారం కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జేఈ శివ దినేష్ కుమార్ పేర్కొన్నారు. 33/11 కేవి రాజారెడ్డి నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవి శ్రీరాంనగర్ పీడర్ లోని రాయచోటి బైపాస్ రోడ్డు, శివుని మాన్యం ఏరియా, ఐటిఐ ఏరియా, ఎన్టీఆర్ సర్కిల్, ఆర్ ఎన్ కాలనీ, ఫైర్ స్టేషన్, ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ ఏరియా, గురుకుల పాఠశాల లోని ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# సొంత నిధులతో వీధి దీపాల సమస్యను పరిష్కరించిన నిరంతర ప్రజా సేవకుడు పార్నపల్లి కిషోర్

ప్రజాభూమి, పులివెందుల



పార్నపల్లె కిషోర్ తన వార్డులో ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ పట్టణంలోని పురుషోత్తం రెడ్డి కాలనీలో వీధి దీపాల సమస్యను వార్డు ప్రజలు ఆయన దృష్టికి తీసుకురావడంతో సొంత నిధులు వెచ్చించి వీధిదీపాల సమస్యను సోమవా రం పరిష్కరింపజేశారు .ప్రస్తుతం వార్డులో నెలకొన్న నీటి సమస్యను కూడా సత్వరమే పరష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలతో మాట్లాడుతూ మున్సిపాలిటీ అధికారులు స్పందించకుంటే సొంత నిధులతో నీటి సమస్య పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. వార్డులో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన వారికి తెలిపారు.

## ప్రధానమంత్రి 11 సంవత్సరాల సుపరి పాలన లో భాగంగా కరపత్రాలు పంచుతున్న బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మోడీ వికసిత భారతదేశపు అమృతకాలం సేవ సూపరి పాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు నిండిన సందర్భంగా మార్కాపురం పట్టణం 20వ బ్లాకు నందు ఇంటింటికి కరపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణ రావుమాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశంలో నాలుగు కోట్లకు పైగా ఇల్లు నిర్మించారని రాష్ట్రంలో 23 లక్షల ఇల్లు మంజూరు చేయబడ్డాయని ఇలా అనేక పథకాలు దేశవ్యాప్తంగా ఇస్తున్నాం ప్రజలందరూ ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మద్యల లక్ష్మి రాజ శ్రీకాంత్ ఎస్ ప్రవీణ్ రామకృష్ణ సతీష్ వలి లింగాల నాగరాజు దండెబోయిన రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ ఎన్ రెడ్డి,గెల్లి చౌడేశ్వరావు లను ఘనంగా సన్మానించిన అమ్ము చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శశి కీర్తి.

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం అమ్ము చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శశి కీర్తి ఆధ్వర్యంలో విజయవాడ నందు ఆదివారం న నిర్వహించిన ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ నటుడు,మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎమ్ ఎన్ రెడ్డి,ప్రముఖ న్యాయవాది గెల్లి చౌడేశ్వరావు లు హాజరయ్యారు..ఈ సందర్భంగా ఎమ్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ అమ్ము చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శశికీర్తి నిరంతరం పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందించవలసిన విషయమని కొనియాడారు..అనంతరం అమ్ము చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శశి కీర్తి, మరియు జూనియర్ నాగార్జున ఎమ్ ఎన్ రెడ్డి,గెల్లి చౌడేశ్వరరావు గార్లను లను దృశ్యాలువులతో ఘనంగా సన్మానించి మెమొంటోను అందించారు..ఈ కార్యక్రమంలో ఎమ్ ఎన్రెడ్డి,చౌడేశ్వరావు,అన్వర్, గుడిపాటి నాగరాజు ,ఆర్కే బాబు గారు లీల గారు మరియు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలి విద్యా కమిటీ చైర్మన్ నాగూర్ ఖాన్ డిమాండ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెను సక్రమంగా అమలు చేయని మార్కాపురం జడ్పీహెచ్ హై స్కూల్బాలికల ఉన్నతపాఠశాలప్రధానో పాధ్యాయులు శ్రీదేవి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకువాలని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నాగూర్ ఖాన్ ఆరోపించారు.స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ను సోమవారం సందర్శించి రికార్డు లు పరిశీలించారు.802 మందికి మధ్యాహ్న భోజనం వండటానికి120 కిలోల బియ్యం ఇవ్వాలని కేవలం 70 కిలోల బియ్యం మాత్రమే ఇచ్చారని తెలిపారు.గుడ్లుకూడా450 మాత్రమే ఇచ్చారని తెలిపారురికార్డు లు పరిశీలిస్తే 120 కిలోల బియ్యం..450 గుడ్లు ఇచ్చినట్లు రికార్డు లో రాసారనితెలిపారు. తనముందే రికార్డు లు తారుమారు చేసిన ట్లు వెల్లడించారు. పాఠశాలలో ఆర్ఓప్లాంట్పనిచేయడం లేదు.దీంతో విద్యార్థులు పాచిపట్టిన వాటర్ ట్యాంక్ నీళ్ళు తాగి వ్యాధులకు గురవుతున్నారు అని తెలిపారు.పదవతరగతి పాసైన విద్యార్థులు నుంచి 500 రూపాయలు బలవంతంగా వసూలు చేసింది అని తెలిపారు.బియ్యం.గుడ్లు బయట అమ్ముకుంటూ విద్యార్థల కడుపు కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఈ ప్రధానోపాధ్యా యులు పై అధికారుల విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యార్థినులను కాపాడాలన్నారు

## ఆర్ సి పురం నూతన ఎమ్మార్వోగా మధుసూదన్ రావు బాధ్యతలు

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రపురం మండల నూతన ఎమ్మార్వోగా మధుసూదన్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత నెల 30వ తేదీ వెంకటరమణ ఎమ్మార్వో గా పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆఫీసులో బాధ్యతలు చేపడుతున్న మధుసూదన్ రావు ను రామచంద్రాపురం ఎమ్మార్వోగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ రైతులకు రెవెన్యూ సమస్యలపై త్వరితగతిన పరిష్కారం చూపే దిశగా తన వంతు తాను కృషి చేస్తానని, విద్యార్థులకు అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు త్వరితగతలు అందజేస్తామని తెలిపారు. గతంలో ఈ మండలంలో పనిచేసిన అనుభవం ఉందని ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు పోతానని తెలిపారు. నూతనంగా బాధ్యత స్వీకరించిన ఎమ్మార్వోను రెవెన్యూ సిబ్బంది, పలువురు నాయకులు సత్కరించారు.

## రెండవ రోజు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాభూమి, మార్కాపురం



మార్కాపురం మున్సిపల్ కార్యాలయం ముంది మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు నిరవధిక సమ్మెలో భాగంగా 2వ రోజు మోకాళ్ళపై నిల్చునినిరసన తెలియజేసారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని, జిఒ నంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని, సంక్షేమపథకాలు వర్తింపచేయాలని, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ కార్మికులు ఆదివారం తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్లారని తెలిపారు. ప్రజారోగ్యం, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి మస్తాన్ రెడ్డి ఎం మౌలాలి నాగయ్య, పుల్లయ్య, రంగస్వామి, శ్రీరాములు, ప్రసాద్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే.అన్నా

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నరసరావుపేట టౌన్ నంద్యాల హాస్పిటల్ నందు మార్కాపురం పట్టణం తూర్పువిధికి చెందిన గోలమారి వెంకటేశ్వరరెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు వెంకటేశ్వరరెడ్డిని పరామర్శించి,డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని కోరడజరిగింది

## గండి శ్రీ వీరాంజనేయ స్వామి మూల విరాట్ దర్శనం భక్తులకు కల్పించడమే మా ప్రధాన అజెండా

### - గండి దేవస్థాన ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ

ప్రజాభూమి, చక్రాయపేట



గండి క్షేత్రంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి శ్రీ గండి వీరాంజనేయ స్వామి వారి మూల విరాట్ దర్శన భాగ్యం భక్తులకు కలిగించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎండోమెంట్ కమీషనర్ లకు విన్నవించినట్లు గండి దేవస్థాన ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. సోమవారం ఆయన గండిక్షేత్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులపై ఎటువంటి రాజకీయ దురుద్దేశం లేదన్నారు. పునః ప్రతిష్టకు సంబంధించి పెండింగులో వున్న ద్వీపస్తంభ ప్రతిష్టాపన, ఒంటె వాహనం మరియు బలిపీఠం ఏర్పాటు చేసుకొని త్వరితగతిన మూలవిరాట్ దర్శన భాగ్యం భక్తులకు కలుగజేయాలి అని ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. అందుకు ప్రతిస్పందనగా మార్చి నెలలో తిరుపతి ఆర్.జె.సి చంద్రశేఖర్ ఆజాద్, గండి ఆలయంలో జరిగే అభివృద్ధి పనులు సమీక్షించి జూన్ నెల లోపు పునఃప్రతిష్ట కార్యక్రమం పూర్తి చేయాలని ఆలయ కార్యనిర్వహణ అధికారికి సూచించినట్లు తెలిపారు. మే నెలలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, గండి క్షేత్రంలో జరిగే పునర్నిర్మాణ పనులు పరిశీలించి మీడియా ముఖంగా రెండు నెలల్లో పనులు పూర్తి చేసి, శ్రావణ మాసంలో పునః ప్రతిష్ట కార్యక్రమం అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, ఆలయాన్ని సందర్శించి శ్రావణమాసంలోపు పునః ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. ఆలయాన్ని త్వరితగతిన ప్రారంభం చేసి శిలాఫలకంలో చైర్మన్ గా తన పేరు వేయించుకోవడం కోసం కాదని, గండి క్షేత్రంలో శ్రావణ మాస ఉత్సవాలకు దాదాపు 10 లక్షల మంది భక్తులు శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకోవడానికి తరలివస్తారని, వారికి శ్రీ వీరాంజనేయ స్వామి మూల విరాట్ దర్శనం కల్పించాలనే సదుద్దేశం తప్ప మరొకటి లేదన్నారు. ఆలయాన్ని పునః ప్రారంభం చేసి శ్రీ వీరాంజనేయ స్వామి మూల విరాట్ దర్శనభాగ్యం కల్పిస్తే, పెద్దఎత్తున భక్తులు సందర్శించి గుడి ఆదాయం పెరుగుతుందని, అదేవిధంగా భక్తులు వారి మొక్కులు చెల్లించుకునేందుకు వీలు అవుతుందని తెలిపారు. 1900వ సంవత్సరం నుంచి నేటివరకు, మా కుటుంబం గండి ఆలయ పరిరక్షకులుగా ఉన్నామని, అందుకు ప్రతిఫలంగా స్వామివారి కరుణాకటాక్షలతో నాతో పాటు మా కుటుంబసభ్యులు పలువురు ఆలయ చైర్మన్లు గా కొనసాగారని గండి క్షేత్రం దేవస్థాన ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు.

## అక్రమ భూసేకరణ నిరసిస్తూ చేపట్టిన దీక్షకు ప్రజాసంఘాల మద్దతు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కర్ణాటక రాష్ట్రం దేవనహళ్లి వద్ద చెన్నారాయపట్నంలో ప్రభుత్వ భూసేకరణకు వ్యతిరేకంగా 1196 రోజులుగా రైతులు చేపట్టిన భూసేకరణకు ఆంధ్ర రాష్ట్ర ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. భూసేకరణకు వ్యతిరేకంగా భూములు ఇవ్వమని రైతులు ఆందోళన సాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఓ.పి.డి.ఆర్, రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, రామ్ కుమార్, రైతు సంఘం, నాయకులు వెంకటరామిరెడ్డి, పరిగి నవీన్ తదితరులు అక్కడ రైతులు చేపట్టిన శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలియజేశారు. హైటెక్ డిఫెన్స్ ఏరోస్పేస్ పార్క్ పేరిట ప్రభుత్వం గతంలో రెండు మార్లు భూములు తీసుకున్నట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు. ఇప్పటికే ప్రైవేటు పారిశ్రామికవేత్తలు నిర్మాణాలు కూడా చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అక్కడికి సమీపంలో చెన్నపట్నం వద్ద విమానాశ్రయానికి దగ్గరలో మరొక 1770 ఎకరాలను తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, గత మూడు సంవత్స రాలుగాపైగా అక్కడి రైతులు భూములు ఇవ్వమని 1196 రోజుల నుండి పోరాటం సాగిస్తున్నారని పేర్కొన్నారు.కర్ణాటక ప్రభుత్వం బెంగళూరు విమానాశ్రయం దేవనహళ్లి వద్ద 770 ఎకరాలను బలవంతంగా తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ 1196 రోజుల నుంచి ఆందోళన కొనసాగిస్తున్నారు. దీంతో అక్కడి రైతులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఓపిడిఆర్, జలసాధన సమితి నాయకులు మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఓపిడిఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ కుమార్, జలసాధన సమితి నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి, తిరుపతి




తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు వచ్చాయని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 15 మంది తమ సమస్యలు తెలుపగా, 28 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ కోరారు. సంజయ్ గాంధీ కాలని లో మురుగు నీటి కాలువలు శుభ్రం చేయాలని, కొర్లగుంట, మధురా నగర్ లో సి.సి.రోడ్లు ఏర్పాటు చేయాలని, సుందరయ్య నగర్ లో చెట్ల కొమ్మలు తొలగించాలని, దివ్యాంగుల పింఛన్ ఇప్పించాలని, కోటకొమ్మల వీధి లోని అన్నమయ్య హొటల్ వద్ద పరిసరాలు శుభ్రం చేయించాలని, గిరిపురం మెయిన్ రోడ్డు నందు కాలువ పూడిక తీసి నిర్మాణం చేయాలని, శివజ్యోతి నగర్ లోనీ ఖాళీ స్థలం కోర్టులో ఉన్నా కొంతమంది అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు న్యాయం.చేయాలని, హొమ్ స్టే ల.పేరుతో నగరంలోని రోడ్లపై పార్కింగ్ చేయడంతో ఇబ్బందులు వస్తున్నాయని, నెహ్రూ నగర్ నందు డీకేటి భూమిలో నిర్మాణాలు చేస్తున్నారు అడ్డుకోవాలని, తిమ్మి నాయుడు పాలెం లో తెలుగుగంగ నీరు ఇప్పించాలని, పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని కోరారు. తిలక్ రోడ్డులోనీ మ్యాన్ హొల్ పక్కన ఉన్న గుంట పూడ్చాలని, సంజయ్ గాంధీ కాలని లో స్క్రాప్ షాప్ వలన పెద్ద శబ్దాల తో ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రఘువంశీ,డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు,ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలి.కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి, తిరుపతి



నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని మాధవ నగర్, మధురా నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజల నుండి అందిన పిర్యాదుల మేరకు పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం 6గంటల్లోపే నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న చెత్త కుప్పలు తొలగించాలని అన్నారు. వర్షాలు కురిసిన సమయంలో మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయని పిర్యాదులు వస్తున్నాయని ఆ కాలువలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కాలువల్లో చెత్త, మట్టి లేకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలని అన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. చెత్త తరించే వాహనాల రాకపోకల సమయాలను నమోదు చేసిన రికార్డులను కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ వెంట డి. ఈ. రమణ, రెవెన్యూ ఆఫీసర్ రవి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వా లక్ష్యం

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రజా వేదిక (గ్రీవియ న్స్ సెల్) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగారాష్ట్ర నలుమూలల నుండి తరలి వచ్చిన ప్రజలుతమ సమస్యలను ఆయనకు అర్జీల రూపంలో ఇవ్వడంతో కొన్ని సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరించారు. మరి కొంతమంది సమస్య లను అధికారుల తో చరవాణిలో మాట్లాడి సమ స్యను పరిష్కరింప చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్య ల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కూటమి ప్రభుత్వంలో అందరికీ మేలు జరుగుతుందన్నారు. ఏ సమస్యలున్న నాయకులను కలవాలన్నారు. అంతకు ముందుగా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఓ వికలాంగుని దగ్గరకు ఎమ్మెల్సీ నే వెళ్లి ఆయన అర్జీని పరిశీలించి ఆయన సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆయన సమస్యను పరిష్కరింప చేస్తానని హామీ ఇచ్చారు.

## బీసీ సెల్ అధ్యక్షుడుశంకర్ యాదవ్ జన్మదినవేడుకలు

ప్రజా భూమి,చంద్రగిరి



చంద్రగిరిమండలంవై ఎస్ ఆర్ సిపి బిసి సెల్ అధ్యక్షులు శంకర యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు.శానంబట్ల శంకర్ యాదవ్ స్నేహితులు,వైఎస్సార్ సిపి నాయకులు,ప్రజాప్రతినిధులు, జన్మదిన వేడుకలను చంద్రగిరిలో ఘనంగా నిర్వహించారు.శంకర్ యాదవ్ ఇలాంటి జన్మదిన వేడుకలను నిండు నూరేళ్ళు, అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో, ఆరోగ్యవంతుడిగా జరుపుకోవాలని, ఆ భగవంతుడు శంకర్ యాదవ్ కు అన్నివిధాలా మంచి జరిగే విధంగా చూడాలని కోరుకున్నామన్నారు. పుట్టినరోజు వేడుకలలో చంద్రగిరి మండలం వైస్ ఎంపీపీ బొజ్జ వెంకటరత్నం,ఎంపీటీసీలు దెయ్యాలమాధవరెడ్డి,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, చంద్రగిరి మండల వైఎస్సార్ సిపి మాజీ అధ్యక్షులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ వం స్తా న్ , పా నే టి చెంగల్రాయులు,మోహన్ రెడ్డి,రహీమ్, పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677